# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 26 జులై, 2026 | పేజీలు :08


## తాడిచర్ల ఒసి బ్లాక్ –2సింగరేణికి లైఫ్‌లైన్



వివరాలు మెయిన్‌లో...

## సిపిఐ 30 ఏళ్ళ సుదీర్ఘ పోరాట ఫలితమే
# రాంపురం హై లెవల్ వంతెన నిర్మాణం



### నీట్ పరిక్షలను రద్దు చేసి పాత పద్దతిలోనే పరీక్షలు నిర్వహించాలి
### సిపిఐ రాష్ట కార్యదర్శి ఎమ్మెల్యేకూనంనేని

**ప్రజాపక్షం/గార్ల ;** సిపిఐ పార్టీ 30 ఏళ్ళ పోరాటం పలింతంగానే గార్ల రాంపురం హైలెవత్ నిర్మాణం ప్రారంభం అయిందని, సిపిఐ జిల్లా,మండల నాయకుల కార్యకర్తల కృషి పలించిందని అందుకు ఎంతో గర్వంగా ఈ విజయంతో ప్రజా పోరాటాలలో సిపిఐ కమ్యూనిష్టు పార్టీ ప్రజల ముదుంటాయని రుజువైందని సిపిఐ రాష్ట కార్యదర్శి కొత్తగూడెం ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం గార్ల మండల కేంద్రంలో కూనంనేని సాంబశివరావు పర్యటించి రాంపురం హైలెవల్ వంతెన నిర్మాణ పనులను పరిశీలించారు, వంతెన నిర్మాణానికి దశాబ్దాలుగా ఎన్నో పోరాటాలు పాధయాత్రలు,ప్రతీ సంవత్సరం నిరాహార దీక్షలు చేసి విజయం సాదించిన సిపిఐ మండల సమితి జిల్లా సమితి నాయకుల కార్యకర్త కృషి ని అభినందిచారు. ప్రజల మేలు కొరకు ఎల్లప్పుడు సిపిఐ పార్టీ ముందుడి పోరాటాలు చేస్తుందని మాది ప్రజల పక్షాన పోరాడే పార్టీలని అన్నారు. కేంద్రం నీట్ పరిక్షలను రద్దుచేసి పాత పద్దతిలోనే పరిక్షలు న్విహించాలని,వాటి నిర్వహణ రాష్టాలకు అప్పగించాలన్నారు. బిజేపి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి అమాయకపు రైతులు,విద్యార్థులపై ప్రజలపై నిరంకుశంగా ధాడులు న్విహిస్తుందన్నారు. బీజేపి ప్రభుత్వంలో అనేక పరిక్షా పత్రాలు లీకైవడం వలన విసిగిపోయిన విద్యార్థులు పోరాటాలకు దిగారని వారిపై పోలీసులతో దాడీ చేయించడం నిరకుశ పాలనకు నిదర్శనమని అన్నారు. పరీక్షా నేపర్ల లీకేజీలకు నైతిక భాద్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామ చేయాలని,లేదా ప్రధానమంత్రి మోడీ నే స్వయంగా రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధిరెడ్డి, సిపిఐ రాష్ట సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, మహబుబాబాద్ మున్సిపాలిటీ సిపిఐ ఫ్లోర్‌లీడర్,బి అజయ్ సారదిరెడ్డి,సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న,భూక్య హరినాయక్ గుసిపిఐ మండల నాయకులు రాగం రమేష్, గిరి ప్రసాద్,ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్, ధరావత్ వీరన్న, కట్టెబోయిన పిచ్చయ్య,డి జనార్ధన్, భూక్య పూల్ సింగ్, ఎల్ భీముడు,పాల్గొన్నారు.

# భూవివాదంలో అక్కన్నపేట పోలీసుల వేధింపులు

న్యాయం చేయాలని బాధిత రైతు
చాడ రాజిరెడ్డి ఆవేదన..*డిజిపి ఆదేశాలు
బేఖాతర్..సివిల్ వివాదాల్లో అక్కన్నపేట ఖాకీలు..



**ప్రజాపక్షం/అక్కన్నపేట:** న్యాయం చేయాలని ఠాణా మెట్లు ఎక్కితే..తమపైనే అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని సిద్దిపేట పోలీస్ కమీషనరేట్ అక్కన్నపేట పరిధిలోని గొల్లకుంటకు చెందిన బాధితరైతు చాడ రాజిరెడ్డి అతని కుటుంబ సభ్యులు విలేఖర్లతో తమ గోడును వెల్లబోసుకున్నారు.తమ భూ వివాదంలో అక్కన్నపేట పోలీసులు చట్టవిరుద్దంగా జోక్యం చేసుకుంటూ వేదింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.తమకు చెందిన సర్వే.నెం.117/2లోని 2 ఎకరాల 36 గుంటల భూమి విషయంలో అన్ని ఆధారాలున్నప్పటికి తన సోదరుడైన చాడ అనంతరెడ్డి తప్పుడు సివిల్ దావా దాఖలు చేశారని..ఈ వివాదం ప్రస్తుతం హుస్నాబాద్ కోర్టులో విచారణలో వుండగా కోర్టు నుంచి ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు జారీ కాలేదని బాధిత కుటుంబం పేర్కొంది.అయినప్పటికి తన సోదరుడి ఫిర్యాదుల ఆధారంగా పోలీసులు తమను పదే పదే పోలీస్‌స్టేషన్‌కు పిలిపిస్తూ భూమిని అప్పగించాలని ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పోలీసుల చర్యల కారణంగా తమ కుటుంబం తీవ్ర భయాందోళనకు గురవుతున్నామని కన్నీటి పర్యంతమయ్యారు.ఈ విషయమై తమ న్యాయవాది ద్వారా అక్కన్నపేట పోలీసులకు లీగల్ నోటీసులు పంపించి కోర్టు తుది తీర్పు వచ్చే వరకు ఇట్టి సివిల్ వివాదంలో పోలీసుల జోక్యం తగదని కోరినట్లు తెలిపారు.న్యాయవాది పంపిన లీగల్ నోటీసులను సైతం పట్టించుకోకుండా ఈ నెల 8న ఇటీవల బదిలీపై వెళ్ళిన హుస్నాబాద్ సీఐ తమపై అక్రమ కేసులు నమోదు చేశారని ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు,రెవెన్యూ అధికారులు పారదర్శక విచారణ జరిపి తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# వరంగల్‌లో వైభవంగా సహస్రశత కటాభిషేకం

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్:** వరంగల్ లోని ప్రముఖ వేయి స్తంభాల దేవాలయంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ వరంగల్ పశ్చి మ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా శత, సహస్రశత కటాభిషేక మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారికి ఆలయ అధికారులు, ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్రశర్మ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. తొలుత శ్రీ గణపతి మహారాజును దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, అనంతరం శ్రీ రుద్రేశ్వర స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ నేతృత్వంలో నిర్వహించిన శత, సహస్ర శత కటాభిషేక పూజా కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు, జలాశయాలు నిండాలని, రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. వ్యవసాయం, పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు.పూజా కార్యక్రమం అనంతరం ఆలయ వేద పండితులు ఎమ్మెల్యే దంపతులకు వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.



వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

# గోదావరి పుష్కరాలు ..2027 భద్రతా ఏర్పాట్లు పూర్తి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** గోదావరి పుష్కరాలు2027 సందర్భంగా భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై డీజీపీ ఏడీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ మురళీధర్ భగవత్ ఆదేశించారు. రాష్ట్రంలోని పుష్కర జిల్లాల పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భూపాలపల్లి ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పుష్కర ఘాట్‌ల వద్ద , కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు, సీసీటీవీ నిఘా వ్యవస్థలు, డ్రోన్ సర్వైలెన్స్, ట్రాఫిక్ నిర్వహణ, అత్యవసర స్పందన బృందాలు వంటి భద్రతా ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఏడీజీపీ ఆదేశించారు. అలాగే భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో గోదావరి పుష్కరాల సమయంలో భక్తుల రద్దీకి అనుగుణంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ నరేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణకు గర్వకారణంగా నిలిచిన ఫెర్టీ9 వరంగల్ ఫెర్టిలిటీ సెంటర్

### ఫెర్టీ9 వరంగల్ డిప్యూటీ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ అనూష కూషణపల్లి

**ప్రజాపక్షం/ హనుమకొండ టౌన్ :** ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని,తెలంగాణలో ప్రముఖ ఫెర్టిలిటీ కేర్ నెట్‌వర్క్‌గా పేరుగాంచిన ఫెర్టీ9కు ఈ ఏడాది అంతర్జాతీయ స్థాయిలో విశిష్ట గుర్తింపు లభించింది. ఇందులో భాగంగా ఫెర్టీ9 క్లినికల్ బృందం ప్రపంచ ప్రఖ్యాత సదస్సుల్లో తమ పరిశోధనా పత్రాలను సమర్పించి సంస్థ ప్రతిష్ఠను మరింత పెంచింది. ఈ ఏడాది ఈఎస్ హెచ్ ఆర్ఈ 2026లో 4 పరిశోధనా పత్రాలు, ఒక ఓరల్ ప్రజెంటేషన్, జపాన్‌లోని టోక్యోలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో 4 పరిశోధనా పత్రాలు, అలాగే ఆస్పైర్ కాన్ఫరెన్స్ లో 11 పరిశోధనా పత్రాలను ఫెర్టీ9 వైద్య నిపుణులు సమర్పించారు.గత ఐదేళ్లుగా నిర్వహించిన ఐయూఐ చికిత్సల ఫలితాలపై ఆధారపడి చేసిన ఈ పరిశోధనలో మహిళల పెరుగుతున్న వివాహ వయస్సు, ఉద్యోగ జీవన శైలి, నైట్ షిఫ్ట్‌ల ప్రభావం, అలాగే పురుషుల్లో వీర్య నాణ్యత తగ్గడం, డీఎన్ఏ ఫ్రాగ్మెంటేషన్ పెరగడం వంటి అంశాలు సంతానోత్పత్తిపై చూపుతున్న ప్రభావాన్ని విశ్లేషించారు.భారతదేశంలో మొత్తం సంతానోత్పత్తి రేటు (టీఎఫ్ఆర్) క్రమంగా తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో తెలంగాణలో ఇది 1.8, ఆంధ్రప్రదేశ్‌లో 1.7కు చేరిందని ఫెర్టీ9 పేర్కొంది.ఈ సందర్భంగా ఫెర్టీ9 వరంగల్ డిప్యూటీ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ అనూష కూషణపల్లి మాట్లాడుతూ, మారుతున్న జీవనశైలి, ఆలస్య వివాహాలు, ఉద్యోగ ఒత్తిడి, పీసీఓఎస్, పురుషుల్లో వీర్య నాణ్యతలో మార్పులు వంటి కారణాల వల్ల సంతాన సమస్యలు పెరుగుతున్నాయి. అయితే సరైన సమయంలో నిపుణులను సంప్రదించి అవసరమైన పరీక్షలు, ఆధునిక ఫెర్టిలిటీ చికిత్సలు ప్రారంభిస్తే విజయావకాశాలు మరింత మెరుగుపడతాయన్నారు. ఫెర్టీ9 వరంగల్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక సాంకేతికత, వ్యక్తిగత వైద్య సంరక్షణతో ప్రతి దంపతికి ఉత్తమ ఫెర్టిలిటీ సేవలను అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాము అని తెలిపారు.ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫెర్టీ9 తన అన్ని 11 కేంద్రాల్లో నీడిల్‌ఫ్రీ ఐవీఎఫ్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిందని, దీని ద్వారా రోజువారీ ఇంజెక్షన్ల వల్ల కలిగే నొప్పి, ఆందోళనను తగ్గించవచ్చని తెలిపారు.అదనంగా, కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత ప్రజనన ఆరోగ్య పరిశోధనలపై కూడా ఫెర్టీ9 పని చేస్తోందని, దీని ద్వారా ఐవీఎఫ్ విజయశాతాన్ని పెంచడం, ఇంప్లాంటేషన్ వైఫల్యాలను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుందని, భవిష్యత్తులో ఇంప్లాంటేషన్ వైఫల్యాలు, గర్భస్రావాల నివారణకు ప్రత్యేకంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని దంపతులకు మరింత ఆధునిక ఫెర్టిలిటీ సేవలను అందించేందుకు ఫెర్టీ9 కృషి చేయనుందన్నారు.

# అంగన్వాడీ టీచర్లపై పెరుగుతున్న పనిభారం

**ప్రజాపక్షం/కొండాపూర్ :** గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల పోషణ, గర్భిణులు ,బాలింతలు, సంక్షేమానికి వెన్నెముక్కగా నిలిచే అంగన్వాడీ టీచర్లు ప్రస్తుతం పనిభారంతో సతమతమవుతున్నారు. పిల్లల సంరక్షణ ,పోషకాహారం పంపిణీ అసలు విధులతో పాటు ప్రభుత్వం అప్పగిస్తున్న అదనపు బాధ్యతలు రోజు రోజుకూ పెరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అంగన్వాడి టీచర్లు నిర్వహిస్తున్న పనుల్లో చిన్నారులకు ప్రీస్కూల్ బోధన ,గర్భిణులు, బాలింతలు, పిల్లల వివరాల నమోదు, బరువు, ఎత్తు కొలతలు పోషకాహారం పంపిణీ ఇంటింటి సర్వే లు మొబైల్ యాప్‌లలలో ఆన్‌లైన్ డేటా నమోదు ,సమావేశాలు, సమీక్ష సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారం సేకరణ వంటిఅనేక బాధ్యతలు ఉన్నాయి. బిఎల్ఓ (బూత్ లెవెల్ ఆఫీసర్) విధులు ,ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఓటరు జాబితా సర్వే పనులు అప్పగించడంతో ఒత్తిడి మరింత పెరిగిందని చెబుతున్నారు. గ్రామాల్లో ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించడం వాటిని నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో నమోదు చేయడం ,సమీక్షలకు హాజరు కావడం వంటి పనులతో సెలవులు లేకుండా పనిచేస్తున్నామని వాపోతున్నారు. తక్కువ వేతనం ,ఎక్కువ బాధ్యతలు, నిరంతరం ఆన్‌లైన్ పనులు తరచూ సమావేశాలు సర్వేలు, ఎన్నికల విధులు ఇలా ప్రతి శాఖ పని అంగన్వాడీ సిబ్బందిపైనే పడుతోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లల అభివృద్ధికి కేటాయించాల్సిన సమయం కంటే సర్వేలు ఆన్‌లైన్ ఎంట్రీలకు ఎక్కువ సమయం వెచ్చించాల్సి వస్తోంది. ఈ పరిస్థితులపై ప్రభుత్వం స్పందించిన అంగన్వాడీ సిబ్బందిపై పెరుగుతున్న అదనపు పని భారాన్ని తగ్గించి వారి సేవలకు తగిన గుర్తింపు ,గౌరవం ,సౌకర్యాలు కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# ప్రజావాక్కును పాటించలేనోళ్ళు రామరాజ్యం నిర్మించలేరు

### ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి* బిసి హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి



**ప్రజాపక్షం/నల్లబెల్లి :** నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలు, ప్రశ్నపత్రాల లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి డిమాండ్ చేశారు. శనివారం వరంగల్ జిల్లా నల్లబెల్లి కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో విద్యార్థి అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బి సి హక్కుల జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ప్రశ్నపత్రాల లీకేజీ వల్ల కోట్లాది మంది విద్యార్థులు, నిరుద్యోగ యువత నష్టపోయారని, విద్యార్థుల నిరసనలపై కేంద్ర ప్రభుత్వం స్పందించకుండా ఉండటం బాధాకరమన్నారు. ప్రజాభిప్రాయానికి గౌరవం ఇవ్వకుండా పాలన సాగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.అలాగే కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు పరస్పర ఆరోపణలతో అసలు సమస్యను పక్కదారి పట్టిస్తున్నాయని, యువత స్వచ్ఛ రాజకీయాల్లోకి వచ్చినప్పుడే ఇటువంటి అవినీతి వ్యవస్థకు ముగింపు పలకవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుమ్మడి వేణు, ముసికె భరత్, కడియాల క్రాంతి కుమార్, మామిండ్ల పెద్ద ఐలయ్య, పరికి కోర్నేలు, కొనకటి రమేష్, అహ్మద్ ముస్తఫా , మనుగొండ ప్రసాద్ పాల్గొన్నారు.

# ధర్మేంద్ర రాజీనామాతో మోదీ మెడలు వంచిన రాహుల్‌గాంధీ

### క్యాండిల్ ర్యాలీలో ఎమ్మెల్యేలు కడియం, యశస్విని, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి

**ప్రజాపక్షం/జనగామ :** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో దేశ ప్రధానమంత్రి మోదీ మెడలు రాహుల్‌గాంధీ వంచారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, యశస్విని రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనగామలోని గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వయించారు. ఈ ర్యాలీకి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చాయి. ఈ సందర్భంగా కడియం శ్రీహరి, యశస్విని రెడ్డి, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ మోదీ దేశ సంపదను లూటీ చేస్తున్నారని మండిపడ్డారు. చివరకు విద్యార్థుల జీవితాలతోనూ చెలగాటం ఆడుతున్నారని, అత్యంత కీలకమైన నీట్ పరీక్షల పేపర్ లీక్ కావడం, అనేక మంది విద్యార్థులు మృతి చెందడం విచారకరమైందన్నారు. పరీక్షల పేపర్ లీక్‌ను పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ ఎండగట్టడమే కాకుండా ప్రధానమంత్రి ఇంటి ముందు ఆందోళన చేశారన్నారు.ధర్మేంద్ర రాజీనామా చేయకపోతే చివరకు మోడీయే రాజీనామా చేయాల్సి వచ్చేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనూ పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగాయని, యువత పెద్ద ఎత్తున రోడ్లమీదకు వచ్చి ఆందోళన చేసిందన్నారు. ధర్మేంద్ర రాజీనామాతో పాటు విద్యార్థులపై కేసులు ఎత్తివేయాలని, మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి అధ్యక్షత వహించగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ గంగం నర్సింహ్మారెడ్డి, డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్‌తో పాటు మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్ పర్సన్ పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలే వేయండి

### లేదంటే నష్టపోతారు

**ప్రజాపక్షం/ కమలాపూర్:** కమలాపూర్ మండలంలోని రైతులు ఈ సంవత్సరంలో ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతం తక్కువగా నమోదైనది. కావున రైతు సోదరులు వరి పంటకు బదులుగా తక్కువ నీటిని వినియోగించుకునే ఆరుతడి పంటలను వేయాలని, లేని యెడల రైతులు పంట పెట్టుబడి పెట్టి నష్టపోయే ప్రమాదం ఉందని మండల వ్యవసాయ అధికారి వేణు రైతులకు విజ్ఞప్తి చేశారు. ఇక ముందు కూడా నీటి సామర్థ్యం తగ్గిపోయే అవకాశం ఉంది. కావున రైతు సోదరులు, ఆరుతడి పంటలైనటువంటి కంది, పెసర, మినుము, మొక్కజొన్న, కూరగాయాలు వంటిపంటలను సాగు చేయాలని తెలిపారు.

## విద్యుత్ సేవలు వేగవంతం

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేకుండా వేగవంతమైన సేవలు అందించేందుకు టీజీఎన్‌పీడీసీఎల్ ఆపరేషన్ డైరెక్టర్ టి మధుసూధన్ శనివారం ట్రాన్స్‌ఫార్మర్ మొబైల్ ట్రాలీని ప్రారంభించారు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిన వెంటనే ప్రత్యామ్నాయ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరించేందుకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ సెంటర్, డివిజన్ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ సంపత్ రెడ్డి, డీఈ సారయ్య, ఎడిఇరణధీర్‌రెడ్డి, సామిరెడ్డి, ఘనపూర్ ఎఇశంకర్‌పాల్గొన్నారు.

## యువత పోరాటంతోనే విద్యామంత్రి రాజీనామా

**ప్రజాపక్షం/పాలకుర్తి:** దేశంలో నీట్ పేపర్ లీకేజీతో 22 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనపై యువత పోరాటంతోనే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని పోరాడిన దేశంలోని విద్యార్థులకు, యువతకు అభినందనీయమని సిపిఎం జిల్లా నాయకులు చిట్యాల సోమన్న, సోమసత్యం,సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకుడు జి సాంబయ్య అన్నారు. ఆయా సంఘాల నాయకులు నాగయ్య, అశోక్‌బాబు, భాస్కర్, సోమేశ్వర్ నాగయ్య, భాస్కర్, కుమార్, నర్సయ్య, యాదగిరి, ఎల్లయ్య, సమ్మన్న, ఫరీదు, పరశరాములు, సారయ్య, ఉప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకతీతంగా 'సర్'

### వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి




**ప్రజాపక్షం/ కేయూ క్యాంపస్ :** ,,రాజకీయాల కతీతంగా ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ సర్ ను నిర్వహించాలని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సూచించారు. శనివారం పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రంలో జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగాధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షత వయంచి మాట్లాడుతూ చైతన్యవంతమైన తెలంగాణలో మిగతా రాష్ట్రాల మాదిరిగా ఓటర్ల తొలగింపు కుటిలయత్నాలు చెల్లవని, వారం రోజుల పాటు ప్రజా సంఘాలు, సామాజిక ఉద్యమకారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. పాస్ ఆధ్వర్యంలో సర్ ప్రక్రియ పై నిర్వహించిన సెమినార్ లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలతో పోల్చితే నగరాల్లో సర్ ప్రక్రియ మందకొడిగా కొనసాగుతున్నదని అన్నారు. తమ నియోజకవర్గంలో బిఎల్ఓ లు, బి ఎల్ ఎ ల సహకారంతో ఇప్పటివరకు 58 శాతం సర్ ప్రక్రియ పూర్తి చేయించామని, ఇంకా వారం రోజుల సమయంలో 80 శాతం ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు తెలిపారు.ఓటు ద్వారానే మన నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉన్నందున అర్హులందరూ సర్ ప్రక్రియలో భాగస్వాములు కావాలని రాజేందర్ రెడ్డి చెప్పారు.రాజకీయాలకు అతీతంగా రాజకీయ పార్టీలు విద్యార్థులు, మేధావులు,అన్ని వర్గాల వారు ఓటు నమోదు ప్రక్రియలో పాల్గొనాలని ఆయన అభ్యర్థించారు.ఇ ఫ్లూ ప్రొఫెసర్ డాక్టర్ రాజారాం మాట్లాడుతూ సర్ ప్రక్రియ లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఆగస్టు 3 వరకు ఈ ప్రక్రియ పూర్తికానుందని, ఆగస్టు 8వ తేదీన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలువడుతుందని వివరించారు. 141 కోట్ల జనాభాకు సర్ ప్రక్రియ కొనసాగుతుందని, రెండో విడతలో ఆరు రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో సర్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ వెంకటనారాయణ మాట్లాడుతూ సర్ ఫారం లో ఉన్న సంక్లిష్టత లను తొలగించాలన్నారు. యువత పౌర సమాజం బాధ్యత తీసుకొని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కాపాడుకునే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్రం ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు,రచన జర్నలిజం కళాశాల ప్రిన్సిపల్ ఆర్. ఉమామహేశ్వర్ మాట్లాడుతూ సర్ ప్రక్రియ పై మీడియా ప్రజలను మరింత చైతన్యవంతులను చేయాల్సి ఉందని అలాగే ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైన తర్వాత కూడా అభ్యంతరాలు ఉంటే పరిష్కరింప చేసేలా మీడియా కృషి చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధ్యాపకులు డా.యాదగిరి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం బలోపేతం కు సర్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.ఈ సందర్భంగా ఆచార్య కూరపాటి వెంకట్ నారాయణ చైర్మన్ అకాడమీ, తెలంగాణ గారిని ఘనంగా సన్మానించారు. కేయూ మాజీ రిజిస్ట్రార్ సదానందం, డాక్టర్ కూరపాటి రమేష్, పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు బాబు యాదవ్, ఉపాధ్యాయులు దామెర ఉపేందర్, రాజ్ మహమ్మద్, పాస్ నాయకులు డాక్టర్ తాడూరి శాస్త్రి, గొడిశాల సత్యనారాయణ గౌడ్, డాక్టర్ నల్లారి శ్రీనివాస్, జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నరసింహారాములు,డాక్టర్ వంగాల సుధాకర్, డాక్టర్ సంపత్ కుమార్,డి.రామాచారి, డా. మోటె చిరంజీవి, సురేందర్, శ్రవణ్ తో పాటు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో తొలి ఏకాదశి ఆధ్యాత్మిక శోభ

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో శనివారం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తుల తాకిడి పెరిగి సందడిగా మారింది.వివిధ ప్రాంతాల నుండి వేకువజాము నుండే క్షేత్రానికి చేరుకున్న భక్తులు ముందుగా త్రివేణి సంగమ తీరంలో పుణ్యస్నానాలు ఆచరించారు.అనంతరం తీరం వద్ద ఇసుకతో సైకత లింగాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులు ఆది ముక్తీశ్వర స్వామి వద్ద బాలాలయంలో కొలువుదీరిన కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,పూజలు నిర్వహించారు.ఆలయ పరిసరాలు భక్తులతో రద్దీ ఏర్పడి సందడిగా మారాయి. తొలి ఏకాదశి సందర్భంగా స్వామి వారిని సుగంధ పరిమళ పుష్పాలతో అలంకరించి అనంతరం ఆలయ అర్చకుల వేద మంత్రోచ్ఛరణాల మధ్య స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు.

# మోడల్ సోలార్ విలేజ్ పనులు వేగవంతం: కలెక్టర్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** కాటారం మోడల్ సోలార్ విలేజ్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పి.ఎమ్. సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద మోడల్ సోలార్ విలేజ్‌గా ఎంపికైన కాటారం మండల కేంద్రంలో సోలార్ రూఫ్‌టాప్ ప్లాంట్ల ఏర్పాటుపై రెడ్ కో, విద్యుత్తు, పంచాయతి రాజ్ తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలతో ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. టిజిఎన్పిడిసిఎల్ పరిధిలోని క్లస్టర్3 కింద కాటారం గ్రామంలో మొత్తం 700 గృహాలకు 1,400 కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రతి ఇంటికి 2 కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నామని, ఈ ప్రాజెక్టును కేంద్రీయ భండార్, హైదరాబాద్ సంస్థ 180 రోజుల్లో పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. సాంకేతిక ప్రమాణాలు ప్రాజెక్టు నిబంధనలకు అనుగుణంగా మాడ్యూల్ వినియోగించాలని స్పష్టం చేశారు. ప్రతి మాడ్యూల్‌పై తయారీ వివరాలతో కూడిన ఆర్ఎఫ్ఐడి (RFID) ట్యాగింగ్ తప్పనిసరి చేయాలని అన్నారు. గుడిసెలు, ఎత్తైన నిర్మాణాలపై సోలార్ ప్లాంటు ఏర్పాటుకు అనుమతి లేదని తెలిపారు. ప్లాంట్ స్థాపన అనంతరం 5 సంవత్సరాల పాటు ఉచిత నిర్వహణ అందించాల్సి ఉందని, సమస్యలు తలెత్తితే 72 గంటల్లో పరిష్కరించాలని తెలిపారు. పనుల పురోగతి రెడ్ కో, టిజిఎన్ పిడిసిఎల్ నివేదికల ప్రకారం కాటారంలో ఇప్పటి వరకు 334 గృహాల సర్వే పూర్తి కాగా 110 ఇళ్ల రూఫ్ టాప్స్ గుర్తించారని, 99 గృహాలకు మెటీరియల్ ఏర్పాటు జరిగినట్లు తెలిపారు. సౌర విద్యుత్ వినియోగం ద్వారా ఉచితంగా విద్యుత్ ఇవ్వడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేసి ఈ ప్రాజెక్టును విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, రెడ్ కో డిఎం రాజేందర్, విద్యుత్ శాఖ ఎస్ ఈ రమేష్, డిపిఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం

**ప్రజాపక్షం/మమాదేవపూర్;**పరిసరాల పరిశుభ్రతే అక్ష్యంగా పని చేస్తున్నామని సర్పంచ్ చల్ల సమ్మి రెడ్డి అన్నారు.శనివారం మండలంలోని కుదురుపల్లి గ్రామంలోని చెత్త కుప్పలు,రోడ్లకిరువైపుల ఉన్న చెట్లను జేసీబితో తొలగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో గ్రామ ప్రజల ఆరోగ్యమే అక్ష్యంగా గ్రామ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తున్నామని,గ్రామంలో ప్రతీ వార్డులో నిరంతర పర్యవేక్షన చేస్తూ పరిసరాలను ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ శుభ్రం చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కారోబార్ జిముడ రాజబాబు,గోగుల స్వామి, సౌన్నారి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా ఉపేందర్

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** జనగామ జిల్లా లింగాల ఘ ణపురం మండలం కుందారం గ్రామానికి చెందిన గోపాల్ దాస్ ఉపేందర్ ను సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంకిటి శ్రీనివాస్, జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు, నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఉపేందర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు సంస్థను బలోపేతం చేస్తూ, ఆర్‌టిఐ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తానని ప్రభుత్వ అధికారులకు ప్రజలకు పారదర్శకంగా జవాబుదారీతనంగా ఉండేలా కృషి చేస్తానని వారు తెలిపారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడవలసిన బాధ్యత ప్రతి పౌరులంపై ఉందని ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పైసా ప్రజల సంక్షేమ పథకాల రూపంలో అందాలని ఎలాంటి అవినీతి జరిగిన ప్రజల పక్షాన పోరాడుతానని వారు స్పష్టం చేశారు.

## తొలి ఏకాదశి రోజున సోమన్న ఆలయంలో పూజలు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** తొలి ఏకాదశి విశేషాన్ని పురస్కరించుకుని శ్రీసోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో లోక కళ్యాణార్థం శ్రీసోమేశ్వర స్వామికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం శివసహస్రనామార్చన బిల్వార్చన శ్రీలక్ష్మి నరసింహస్వామి వారికి పంచామృత అభిషేకం నూతన వస్త్ర అలంకరణ, నూతన పవిత్ర ధారణ, విష్ణు సహస్రనామ పారాయణ నీరాజన మంత్రపుష్పములు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఇఒ లక్ష్మి ప్రసన్న, ఆలయ అర్చకులు , సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## తాడ్వాయి పోలీసు స్టేషన్ సందర్శించిన ఎస్‌పి



**ప్రజాపక్షం/తాడ్వాయి:** తాడ్వాయి పోలీస్ స్టేషన్ ను ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్, వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం సందర్శించి సమగ్ర తనిఖీ నిర్వహించారు. జిల్లాలో పోలీస్ వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై ప్రత్యక్ష అవగాహన పొందడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ సందర్శనలో ఎస్పీ మొదటగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరంపోలీస్ స్టేషన్ చుట్టూ కలియ తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత ను పరిశీలించారు. రోడ్డు ప్రమాద కేసులలో ఉన్న వాహనాల యొక్క పురోగతిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం రిసెప్షన్ అధికారితో మాట్లాడుతూ, ఫిర్యాదారులతో మర్యాదగా వ్యవహరించాలని దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పొందుపరచాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులలో పురోగతిని సమీక్షించారు. ఎప్పటికప్పుడు కేసులలోని దర్యాప్తును వినవెంటనే ఆన్లైన్లో పొందుపరచాలని ఆదేశించారు.అనంతరం రికార్డుల నిర్వహణ విధానం, సిబ్బంది విధి నిర్వహణను పరిశీలించారు. కేస్ రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు. రౌడీ షీటర్ల పైన తీసుకుంటున్న చర్యలపై సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ, వారి సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించే విధంగా సేవలు అందించాలని అధికారులను మరియు సిబ్బందికి ఆదేశించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెంపొందించడం ప్రధాన లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు. ఈ వార్షిక తనిఖీలు ములుగు డిఎస్పి రవీందర్, పస్ర సీఐ దయాకర్, ఎస్ఐ లు జగదీశ్, మధుకర్ సిబ్బంది రమేష్, సంజయ్, వెంకటేశ్వర్లు,పాల్గొన్నారు.

## నీడిగొండలో 33 కేవీ ఇంటర్‌లింక్ లైన్ ప్రారంభం

**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** విద్యుత్ వినియోగదారులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు టీజీఎన్‌పీడీసీఎల్ చేపడుతున్న మౌలిక సదుపాయాల బలోపేతంలో భాగంగా 33 కేవీ జనగామ ఫీడర్ ట్యాపింగ్ పాయింట్ నుండి 33/11 కేవీ నిడిగొండ సబ్‌స్టేషన్ వరకు నిర్మించిన 33 కేవీ ఇంటర్‌లింక్ లైన్‌ను మండలంలోని నిండిగొండలో శనివారం టీజీఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్ (ఆపరేషన్స్) టి.మధుసూదన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ వ్యవస్థను మరింత మెరుగు పరచడంతో పాటు వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించేందుకు సంస్థ ప్రాధాన్యత ఇస్తోందని అయన తెలిపారు.ఈ నూతన ఇంటర్‌లింక్ లైన్ ద్వారా రఘునాథపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్ నుంచి సరఫరాలో అంతరాయం ఏర్పడిన సందర్భాల్లో,132/33 కేవీ జనగామ సబ్‌స్టేషన్ ద్వారా నిడిగొండ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందే అవకాశం ఏర్పడిందని అయన పేర్కొన్నారు. అంతేకాకుండా నిర్వహణ పనులు, అత్యవసర పరిస్థితులు లేదా సాంకేతిక లోపాల సమయంలో కూడా ప్రత్యామ్నాయ మార్గంలో విద్యుత్ సరఫరా కొనసాగిం చగలిగే సామర్థం ఈ ఇంటర్‌లింక్ లైన్ ద్వారా లభిస్తుందని ఆయన వెల్లడించారు.దీంతో జనగామ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల వినియోగదారులకు మరింత స్థిరమైన, నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందడంతో పాటు విద్యుత్ అంతరాయాల వ్యవధి గణనీయంగా తగ్గనుందని అయన అన్నారు. ఈ కార్యక్ర మంలో జనగామ ఆపరేషన్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ చెరుకు సంపత్ రెడ్డి, ఏడీఈ (కన్‌స్ట్రక్షన్) జనగామ ఎ.స్వామి రెడ్డి, సుధాకర్ ఏడీఈ (ఆపరేషన్) రఘునాథపల్లి, టీ.రమేష్ ఏఈ (కన్‌స్ట్రక్షన్) జనగామ, రాహుల్ ఏఈ (ఆపరేషన్) రఘునాథపల్లి,సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను,వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**ప్రజాపక్షం/మరిపెడ:**మహబుబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను,సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ పాఠశాల(బాలికల) వసతి గృహం(నరసింహులపేట)ను జిల్లా కలెక్టర్ స్నేహ శభరీష్ శనివారం ఆకస్మీకంగా తనిఖి చేశారు.స్వయంగా ఓటరు ఇంటికి వెళ్ళి మాట్లాడి వివారాలు తెలుసుకున్నారు. పంపిణి చేసిన ఎనుమ్యరేషన్ ఫారాలు తిరిగి బిఎల్ఓ ల చేతికి రాని వాటి వివారాలు అడిగి తెలుసుకున్నారు.క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన సమాచారన్ని సేకరించి డిజిటలైజేషన్ చేయలనీ,ప్రతి ఇంటికి తిరిగి విరి వివారాలు తీసుకోవాలనీ,రాజకీయ పార్టీల ప్రతినిధులు,బిఎల్ఓలు,సూపర్‌వైజర్స్,అధికారులు సమన్వయంతో కలసి పనిచేసి ఆగస్టు 3 లోపు ఫారాలు సమర్పించాలనీ ఆదేశించారు.అనంతరం వసతి గృహం తనిఖి చేసి పిల్లలతో అప్యాయంగా మాట్లాడారు.తరగతి గదులు,కిచెన్,డైనింగ్ హాల్,టాయిలెట్స్,పరిసరాలను పరిశీలించారు.విద్యార్థులకు అందుతున్నా మెను డైట్,సౌకార్యలు అడిగి తెలుసుకున్నారు.ప్రతి సబ్జెక్ట్‌లో విద్యార్థికి పట్టు వచ్చే విధాంగా బోదించాలనీ,ఇంగ్లీస్ నాలెడ్జ్ అందించాలని,ఉపాద్యాయుల హాజరు శాతం కచ్చితంగా ఉండే విధాంగా చర్యలు తీసుకోవాలనీ,విద్యార్థులకు హెల్త్ కెర్,సానిటేషన్,న్యూట్రిషన్,ఎద్యుకేషన్ పై అవాగహాన కల్పించాలనీ అన్నారు.భోజనం సిద్దం చేసే సిబ్బాందికి షేడ్యుల్ ప్రకరం వైద్యా పరిక్షలు నిర్వాహించాలనీ,విద్యార్థినిల ఆరోగ్య పరిస్థితి,మానసిక పరిస్థితి నిత్యం గమనించాలనీ ఉపాద్యాయినిలను ఆదేశించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/గోవిందారావుపేట:**మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సిఎం ఆర్ఎఫ్ చెక్కులను శనివిరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అందజేశారు మంత్రి సీతక్క ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నాధి ఒక వరమని అన్నారు పెరుగుతున్న వైద్య ఖర్చులను భరించలేని నిరుపేదలకు ఈ నిధి ఎంతో ఊరటనిస్తోందని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయ నిధితో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా10 లక్షల వరకు ఉచిత వైద్యసేవలను అందిస్తోందని చెప్పారు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30 మంది లబ్ధిదారులకు మొత్తం 12,90,500విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి చల్వాయి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వేల్పుగొండ ప్రకాష్ సర్పంచ్ జోగా నాయక్ గాంధీనగర్ సర్పంచ్ బానోత్ నిర్మల లక్ష్మి పురం సర్పంచ్ లకావత్ జమ్మిలాల్ ఉపసర్పంచ్ పెండెం శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నూతన సిపిఒగా బాధ్యతలు స్వీకరించిన కిష్టయ్య

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు నూతన సిపిఒగా అదనపు బాధ్యతలు స్వీకరించిన కిష్టయ్య శనివారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు పుష్ప గుచ్చాన్ని అందచేశారు. ప్రస్తుత సిపిఒజవహర్‌లాల్ ములుగు జిల్లాకు బదిలీపై వెళ్లిన నేపథ్యంలో, స్టాటిస్టికల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కిష్టయ్యకు సిపిఒగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన సీపీఓ జవహర్ లాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పట్టణంలోని గుండ్లగడ్డ కాలనీలోని శ్రీఉమామహేశ్వర దేవాలయంలో నిర్వహించిన సహస్ర ఘటాభిషేక మహోత్సవంలో జిల్లా డిసిపి రాజమహేంద్ర నాయక్ ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటితో నింపిన మండపంలో ప్రతిష్టించిన శివలింగం, పార్వతీదేవి సన్నిధిలో డిసిపిచేతుల మీదుగా విశిష్ట దీపారాధన నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు డిసిపికి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

## ఉచిత గుండె జబ్బుల పరీక్ష శిబిరం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లా కేంద్రంలోని ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్లో ఈనెల 28న ఉదయం 10 గంటలకు ఉచిత గుండె జబ్బుల పరీక్ష శిబిరం నిర్వహించనున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డా. డి లవకుమార్ రెడ్డి తెలిపారు. ఒమేగా హాస్పిటల్స్ హైధరాబాద్‌కు చెందిన గుండె వైద్య నిపుణులు డా. నాగర్ బృందం పరీక్షలు నిర్వహించనుంది. బీపీ, ఈసీజీ, 2డీ ఎకో స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు. ఆసక్తి గల వయోవృద్దులు, అవసరార్థులు ముందస్తు నమోదు కోసం డే కేర్ సెంటర్ సూపరిండెంట్ కన్న పరుశరాములు 93967 23272 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌లో ఉచిత గుండె పరీక్ష శిబిరం

**ప్రజాపక్షం/జనగామ:** జనగామ పట్టణంలోని ప్రణామ్ వయోవృద్దుల డే కేర్ సెంటర్‌లో ఈ నెల 28న మంగళవారం ఉదయం 10 గంటలకు ఉచిత గుండె సంబంధిత వ్యాధుల పరీక్షా శిబిరం ఓమేగా హాస్పటల్ హైదరాబాద్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ అబాద్ జనగామ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వయించనున్నట్లు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ డి లవకుమార్‌రెడ్డి తెలిపారు. బిపి ఇసిజి, 2డి ఎకో, స్క్రినింగ్ పరీక్షలు ఉచితంగా చేస్తారని, ఓమెగా హాస్పటల్స్ పిఆర్ఓ ప్రవీన్‌కుమార్ తెలిపారు. వయోవృద్దులు, అవసరార్దులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన అనిల్ కుమార్

ప్రజాపక్షం/దేవరుప్పల: మండలంలోని దేవునిగుట్ట తండాకు చెందిన కాంగ్రెస్ నాయకుడు సురేష్ మృతిచెందగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ కుమార్ సురేష్ ఇంటికి వెళ్లి పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవునిగుట్ట తండా గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు సజ్జన్, రమేష్, మహేందర్, రాంబాబు, నరేందర్, ఉమేష్, ప్రదీప్, సురేష్, వెంకన్న, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌నగర్ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాపక్షం/దేవరుప్పల: మండలంలోని రాంబోజి గూడెం గ్రామ పంచాయితి పరిధి లోని రాజీవ్‌నగర్ గ్రామస్థులు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దామెర అనిల్‌ను కలిసి గ్రామ సమస్యలను వివరించారు. తాగునీటి సమస్య పరిష్కారం, మహిళా సంఘం భవనం నిర్మాణం, పారిశుధ్యం, పచ్చదనం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అనిల్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## ఉర్సులో వైభవంగా బీరన్న బోనాలు



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: తొలి ఏకాదశి మహా పర్వదినాన్ని పురస్కరించుకుని ఉర్సు శ్రీ బీరన్న స్వామి దేవాలయంలో శనివారం బోనాల ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. కురుమ కుల పెద్ద, దేవాలయ చైర్మన్ మరుపల్ల రవి భాగ్యలక్ష్మి దంపతులు స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. మరుపల్ల రవి నివాసం నుండి పట్టు వస్త్రాలు, పూలదండలు తీసుకుని డోలు వాయిద్యాల నడుమ భక్తులు ఊరేగింపుగా పురవీధుల గుండా దేవాలయానికి చేరుకున్నారు. ఆలయంలో బీరన్న స్వామి, కామరాతి, అక్క మహంకాళి దేవతలకు పురోహితుడు బలబద్ర భాస్కర్ వేద మంత్రాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మరుపల్ల రవి భాగ్యలక్ష్మి దంపతులు అభిషేకాలు చేసి దేవతలకు నూతన వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కురుమ కుల పెద్దలు మరుపల్లి రవి, కాశీశ్వర్, కుమారస్వామి, ఈశ్వర్ ప్రసాద్, కురుమ సంఘం నాయకులు ఏర కోటేశ్వర్, కోరే సాంబమూర్తి, మరుపల్ల శివ, చీర భరత్, ధర్మకర్తలు మిరియాల కుమారస్వామి, మండల ప్రమీల, మరుపల్ల గౌతం, కొలుపుల కోటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# నీలపతాకా నిత్య భద్రకాళీ అమ్మవారి అలంకరణ

శాకంబరీ నవరాత్రుల్లో 11వ రోజు....

భక్తులతో కిటకిటలాడిన ఆలయం



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: చారిత్రక నగరం వరంగల్ లోని శ్రీ భద్రకాళీ దేవస్థానంలో నిర్వహిస్తున్న శాకంబరీ నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా పదకొండవ రోజు శనివారం అమ్మవారిని ఘన నిత్య, నీలపతాకా నిత్య రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయ నిత్యాహ్నికం అనంతరం తిథి మండల దేవతా యజ్ఞంలో భాగంగా కాళీ క్రమానుసారం అమ్మవారి ఉత్సవ మూర్తులకు విశేష అలంకరణలు చేశారు. నీలపతాకా అమ్మవారు వర్షాలకు ఆటంకం కలిగించే శక్తులను తొలగిస్తారని భక్తులు విశ్వాసమని తెలిపారు. తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నాలుగు నెలల పాటు విష్ణుమూర్తి యోగనిద్రలో ఉంటారని, ఈ కాలంలో జగన్మాత ప్రజలకు సుఖ సంతోషాలను ప్రసాదిస్తారని ఆయన ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, వరంగల్, హన్మకొండ జిల్లాల పోర్ట్‌ఫోలియో జడ్జి జస్టిస్ బి విజయసేన్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో రామల సునీత, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషుల ఆధ్వర్యంలో పూర్ణకుంభం, మంగళ వాయిద్యాలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ మహా మండపంలో వేద పండితులు, వేద విద్యార్థులు, అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించారు. అమ్మవారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పలువురు న్యాయమూర్తులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖుల్లో వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, ఉన్నారు.

# ప్రజల మేలు కోసం నిరంతర చర్యలు

సర్పంచ్ సుగుణ స్వామి

వెంకటాపూర్‌లో నూతన గడ్డి మందు పిచికారి మిషన్ ప్రారంభం



ప్రజాపక్షం/ములుగు: గ్రామ ప్రజల సౌకర్యం, పరిశుభ్రత కోసం చర్యలు చేపడుతున్నామని సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ స్వామి తెలిపారు. గ్రామంలో రోడ్లకు ఇరువైపుల పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కల నివారణకు నూతనంగా ఏర్పాటు చేసిన గడ్డి మందు పిచికారి మిషన్‌ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వయంగా ప్రధాన రహదారులు, కాలనీల్లోని రోడ్లకు ఇరువైపులా పెరిగిన గడ్డిపై మందు పిచికారీ చేశారు. పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ వర్షాల కారణంగా గ్రామంలోని రోడ్ల పక్కన గడ్డి, పిచ్చి మొక్కలు అధికంగా పెరిగాయని తెలిపారు. వీటి వలన దోమలు, పాములు, క్రిమి కీటకాల బెడద పెరగడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు అవకాశం ఉందన్నారు. సమస్యను పరిష్కరించేందుకు నూతన గడ్డి మందు మిషన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తాను, గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడమే లక్ష్యమని సుగుణ స్వామి పేర్కొన్నారు. ఉప సర్పంచ్ అన్నబోయిన రాజు, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కోటి, సీనియర్ నాయకులు అల్లాడి రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మిల్కూరి యుగేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు గొల్లెనా వెంకటేష్, గాజుల శ్రీను, రెడ్డి శ్రీధర్, ప్రవీణ్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పేర్లు లేని చెత్త డ్రమ్ములు

ప్రజాపక్షం/గోవిందరావుపేట :మండల కేంద్రంలోని పసర గ్రామంలో మెయిన్ చౌరస్తా వద్ద గత కొద్ది రోజుల క్రితం ఏర్పాటు చేసిన చెత్త డ్రమ్ములపై ఎలాంటి పేర్లు సూచనలు లేకపోవడంతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. దీంతో వాటి ఏర్పాటు ఉద్దేశం నెరవేరడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కన స్టాండ్‌పై ఎరుపు ఆకుపచ్చ నలుపు నీలం రంగుల నాలుగు డ్రమ్ములను ఏర్పాటు చేసినప్పటికి ఏ డ్రమ్ములో ఎలాంటి చెత్త వేయాలనే వివరాలు ఎక్కడా కనిపించడం లేదు. సాధారణంగా ఆకుపచ్చ రంగు డ్రమ్ముల్లో తడి వ్యర్థాలు మరో డ్రమ్ములో పొడి లేదా ఇతర వ్యర్థాలు వేయాలనే నిబంధనలు ఉన్నప్పటికి వాటిపై పేర్లు లేకపోవడంతో ప్రజలు ఏ చెత్తను ఎక్కడ వేయాలో అర్థం చేసుకోలేకపోతున్నారు ఇలాంటి పరిస్థితుల వల్ల తడి పొడి వ్యర్థాల వేరు సేకరణ లక్ష్యం దెబ్బతింటుందని తద్వారా చెత్త నిర్వహణలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ప్రజలు అంటున్నారు. ప్రజలలో అవగాహన పెంచేందుకు డ్రమ్ములపై తడి వ్యర్థాలు పొడి వ్యర్థాలు అనే పేర్లు రాయడం తో పాటు అవసరమైన సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చే యాలని వారు కోరుతున్నారు ప్రజల సౌకర్యం కోసం ఏ ర్పాటు చేసిన ఈ డ్రమ్ములు నిజంగా ఉపయోగపడాలంటే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వాటిపై స్పష్టమైన పేర్లు వినియోగ సూచనలు రాయించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకుచర్యలుచేపట్టాలనిస్థానికులువిజ్ఞప్తిచేస్తున్నారు.

# పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ



ప్రజాపక్షం/గోవిందరావుపేట:సిపిఎం పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ పిలుపునిచ్చారు రత్నం రాజేందర్ అధ్యక్షతన జిల్లా స్థాయి పార్టీ తరగతుల ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు దేశంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు పెరుగుతున్న ధరలు నిరుద్యోగం రైతులు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలను చైతన్యవంతం చేస్తూ పార్టీ కార్యకర్తలు ఉద్యమాలను విస్తృతం చేయాలని సూచించారు పార్టీ సభ్యులు సిద్ధాంతపరమైన అవగాహన పెంపొందించుకోవడంతో పాటు ప్రజల మధ్య నిరంతరం పనిచేస్తూ వారి సమస్యలు పరిష్కారం కోసం పోరాడాలని అన్నారు గ్రామ కమిటీలు శాఖ కమిటీలను బలోపేతం చేసి కొత్త సభ్యత్వాలను పెంచాలని యువతను పార్టీ వైపు ఆకర్షించే కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాస్వామ్య లౌకిక విలువలను కాపాడేందుకు సిపిఎం కార్యకర్తలు సమరశీల పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెంకట రెడ్డి ఎండి దావుద్ చిట్టిబాబు వాసు రఘుపతి మల్లారెడ్డి చిన్న రవి ఐలయ్య చిరంజీవి మండల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిద్దేశ్వర స్వామికి నాగాభరణం సమర్పణ

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలోని ప్రసిద్ధ శ్రీసిద్దేశ్వర స్వామి ఆలయంలో సిద్ధిపేటకు చెందిన వంశపారంపర్య భక్తులు శివ్వ అమర్నాథ్ పుష్పలత దంపతులు, వారి కుమారుడు కోడలు శ్రవణ్, హరికలు కలిసి స్వామి వారికి వెండి నాగ భరణాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దాతల కుటుంబ సభ్యులను ఆలయ చైర్మన్ వెంకట్ రెడ్డి, ప్రధాన పూజారి ఓం నమశ్శివాయ, డైరక్టర్ జలంధర్ ప్రత్యేకంగా శాలువాలతో సన్మానించి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు యాదగిరిరెడ్డి, లక్ష్మయ్య, లక్ష్మి కాంత్, సంతోష్, సుప్పు, అశోక్, రమేష్, సిద్దులు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం: బిజెపి

ప్రజాపక్షం/బచ్చన్నపేట: రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుండా చూసి చూడనట్లు వ్యవహరిస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని, రైతుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, సోమిరెడ్డి, మండల నాయకులు ,జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## కక్షతో చిన్నారిని నీటి పంపులోకి నెట్టిన యువకుడు...రిమాండ్

ప్రజాపక్షం/కొడకండ్ల: గ్రామానికి చెందిన ఓ చిన్నారిని పాత కక్షల నేపథ్యంలో నీటి పంపులోకి నెట్టి హత్యాయత్నానికి పాల్పడిన ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. కొడకండ్ల గ్రామానికి చెందిన అందె మధు జ్యోతి దంపతుల కుమార్తె నౌమిక సమీపంలోని నీటి పంపులో అనుమానాస్పదంగా పడి ఉండగా వారు చూడగా పాప కనిపించింది. ఈ విషయంపై వారి ఇంటి సమీపంలోని అందె రంజిత్ వారిని చూసి పారిపోయాడని కావున అతనిపై అనుమానం ఉందని బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ సిహెచ్ రాజు దర్యాప్తు చేపట్టి పరారీలో ఉన్న అందె రంజిత్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో చిన్నారి తాతతో ఉన్న పాత గొడవల కారణంగా కక్షతో ఈ ఘటనకు పాల్పడినట్లు నిందితుడు ఒప్పుకున్నాడని పోలీసులు తెలిపారు. అనంతరం నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

## లంబాడి సంస్కృతిలో చిన్న కోడలి పాత్ర విశిష్టం : ఎమ్మెల్యే

ప్రజాపక్షం/కొడకండ్ల: లంబాడి సంస్కృతిలో చిన్న కోడలి పాత్ర అమూల్యమైందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. హెచ్యానాయక్ తండ సర్పంచ్ బొందమ్మ అత్త ఆగమ్మ (92) మృతికి ఎమ్మెల్యే సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ పెద్దలను చిన్న కుమారుడు, చిన్న కోడలు ప్రేమగా చూసుకోవడం గిరిజన సంప్రదాయంలో భాగమని, ఇటువంటి కుటుంబ విలువలు భావితరాలకు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. నాయకులు బిక్షపతి, సునీల్ రెడ్డి, యాకూబ్, మమత, సతీష్, నాగరాజు, రాజు, ఉప్పలయ్య, మల్లేష్, పాల్గొన్నారు.

## బీరన్న స్వామి ఆలయంలో నన్నపునేని నరేందర్ ప్రత్యేక పూజలు

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: ఆషాఢ శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 19వ డివిజన్ ఓసిటిలో గల శ్రీ బీరన్న స్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, వరంగల్ తూర్పు మాజీ ఎంఎల్ఏ నన్నపునేని నరేందర్ స్వామివారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో బీరన్నస్వామి ఆలయ కమిటీ సభ్యుడు కంచె సంపత్, 19వ డివిజన్ బిఆర్ఎస్ బాధ్యుడు చిలువేరు పవన్, నాయకులు పుల్ల రమేష్, బుషిపాక రవి, సాంబయ్య, అభిషేక్, పార్టీ కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. విజయ్ సేన్ రెడ్డిని కలిసిన జిల్లా కలెక్టర్



**ప్రజాపక్షం/హనుమకొండ :** హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి శనివారం హన్మకొండ లోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. విజయ్ సేన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు.

## కౌలు రైతులకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి

### రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు



**ప్రజాపక్షం/నడికూడ :** తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని ఆధారంగా చేసుకుని వేలాది మంది కౌలు రైతులు సాగు చేస్తున్నప్పటికీ, వారికి ఇప్పటికీ పూర్తి స్థాయిలో చట్టబద్ధమైన గుర్తింపు, రక్షణ లభించడం లేదని, ఎరువులు, విత్తనాలు, పంట రుణాలు వంటి ప్రభుత్వ సేవలు పొందడంలో కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు తెలిపారు. ప్రస్తుతం భూస్వామి పేరుతో నమోదైన యాప్‌ల ద్వారా యూరియా వంటి ఎరువులు పొందడానికి ఓటీపీ తప్పనిసరి కావడంతో, కౌలు రైతులు భూస్వాములపై ఆధారపడాల్సి వస్తోందని, చాలామంది భూస్వాములు అందుబాటులో లేకపోవడం, ఓటీపీ చెప్పడానికి నిరాకరించడం లేదా ఆలస్యం చేయడం వల్ల ఎరువులు సకాలంలో అందక పంటలు నష్టపోతున్నారని పేర్కొన్నారు. కౌలు రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే కౌలు రైతుల ప్రత్యేక చట్టం తీసుకురావాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెలా కిషన్ రావు తెలిపారు. కౌలు రైతులకు చట్టబద్ధమైన గుర్తింపు కల్పించాలని, భూస్వామిపై ఆధారపడకుండా ఎరువులు, విత్తనాలు,పంట రుణాలు పొందే అవకాశం కల్పించాలని ఓటీపీ వంటి విధానాల్లో కౌలు రైతుల పేరునే నమోదు చేసే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని రైతు భరోసా, పంట బీమా, ప్రకృతి విపత్తు పరిహారం వంటి అన్ని ప్రభుత్వ పథకాలను కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలని కౌలు రైతుల హక్కులను పరిరక్షించే శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలని వ్యవసాయం చేస్తున్న నిజమైన రైతుకు న్యాయం జరగాలంటే కౌలు రైతులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించడం అత్యవసరమని ప్రభుత్వం కౌలు రైతుల ప్రత్యేక చట్టాన్ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు.

## న్యాయం చేయాలంటూ పశువులతో పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన బాధితులు

**ప్రజాపక్షం / వేలేరు :** 6 వందల వరిగడ్డి కట్టలు కాల్చిన వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ వేలేరు మండలకేంద్రానికి చెందిన రైతులు సూత్రపు తిరుపతి,సూత్రపు సంపత్‌లు శనివారం మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పశువులకు మేత లేక అల్లాడి పోతున్నాయని నిరసన వ్యక్తం చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు పశువులతో వచ్చి తమకు న్యాయం చేయాలని ఎస్సై ఎ సురేష్‌ను వేడుకోవడం జరిగింది.ఈసంధర్భంగా తిరుపతి,సంపత్‌లు మాట్లాడుతూ వేలేరు గ్రామశివారులో గల పట్టా భూమి గతకొంత కాలంగా వివాదంలో ఉండగా ఇట్టి భూమి గూర్చి దుర్గరాజుకు సంబందించిన వ్యక్తులు దాడులకు పాల్పడడమేకాకుండా బంక శ్రీనివాస్,రణధీర్‌రెడ్డిలు కూడా వివాదానికి కారణ మౌతున్నారని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై సురేష్ పట్టించుకోవడం లేదనే ఉద్దేశంతోనే పశువులతో వచ్చి నిరసన వ్యక్తం చేయడం జరిగిందని ఇకనైనా పోలీసు అధికారులు వరిగడ్డి కట్టలు కాల్చివేతకు కారకులైన వ్యక్తులను తక్షణమే పట్టుకొని చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఎస్సై సురేష్ వివరాల ప్రకారం**

వేలేరు మండలకేంద్రానికి చెందిన సూత్రపు తిరుపతి,సూత్రపు సంపత్ లకు సంబందించిన వ్యవసాయ క్షేత్రం వద్ద వరిగడ్డి కట్టలు కాల్చిన సంగతి విధితమే ఐనప్పటికీ వరిగడ్డి కట్టలు కాల్చి వేతకు కారుకులు ఎవరైనా సరే త్వరలోనే పట్టుకొని వారి వివరాలు తెలియజేస్తామని దానికి సంబందించిన వివరాలను సిడిఆర్ ద్వారా పట్టుకొని చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు.

## నీట్ ప్రశ్నాపత్రం లీకేజీపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/హనుమకొండ :** దేశవ్యాప్తంగా ఆందోళనకు గురిచేసిన నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ కూరపాటి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ప్రవేశ పరీక్షల్లో చోటుచేసుకున్న లోపాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ సంబంధిత మంత్రిని వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతు నొక్కివేయడం రాజకీయాలు కాదని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించడమే ప్రభుత్వ ధర్మమని ప్రొఫెసర్ డాక్టర్ కూరపాటి రమేష్ అన్నారు. ప్రభుత్వం ఎప్పుడూ నాయకుల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేసే విధంగా వ్యవహరించాలని సూచించారు.భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పరీక్షల నిర్వహణలో పారదర్శకత, భద్రతను మరింత పటిష్టం చేయాలని ఆయన కోరారు. విద్యార్థులు,



తల్లిదండ్రుల్లో విశ్వాసాన్ని పునరుద్ధరించేలా ఎన్టీఏ వ్యవస్థను యుద్ధ ప్రాతిపదికన రద్దు చేస్తూ యూపీఎస్సీ లాంటి స్వయం ప్రతిపత్తి గల కేంద్ర స్థాయి సంస్థ ను నీట్ ప్రవేశ పరీక్ష కు నిర్వహించే బాధ్యతను అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని బీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నాము. ప్రెస్ మీట్ లో డాక్టర్ కొణతం కృష్ణ, ప్రొఫెసర్ బెనర్జీ రాష్ట్ర వైస్ చైర్మన్, దారం జనార్ధన్, ధనలక్ష్మి, దేవిక, ప్రో. అంజయ్య, కొలిపాక ప్రకాష్, నగేష్, దొమ్మటి ప్రవీణ్ కుమార్, రవితేజ, నిరంజన్ మొదలగు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## పశుపతినాథ్ ఆలయంలో ఆధ్యాత్మిక శోభ



**ప్రజాపక్షం/ఎల్కతుర్తి:** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని వల్లభాపురం గ్రామంలో వెలసిన పశుపతినాథ్ దేవస్థానంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం అత్యంత వైభవంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెల్లవారుజాము నుంచే ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది.ఈ సందర్భంగా స్వామివారికి వేదమంత్రోచ్చారణల నడుమ పంచామృత రుద్రాభిషేకాలు, బిల్వార్చన, సామూహిక అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ తొలి ఏకాదశి రోజున పరమశివుని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం ద్వారా భక్తులకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖశాంతులు చేకూరుతాయని తెలిపారు.రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని పశుపతినాథ స్వామివారిని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భావన ఋషి, కోడం రమేష్, దగ్గు వెంకటేశ్వర రావు, ఉడుత నరసన్న, ఆంధ్రప్రభ ప్రవీణ్, రాకేష్, మహేందర్, తరుణ్, ఠాగూర్, రంజాన్, శ్రీనివాస్, సుశాంత్, విజయ, మమత, సౌందర్య, పూజ, ఆద్విక, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.

## ఘనంగా మోడల్ యునైటెడ్ నేషన్స్ ప్రారంభం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ప్రపంచ సమస్యలపై అవగాహన, చర్చా నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, వరంగల్ లో మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమం శనివారం ఘనంగా ప్రారంభమైంది. పాఠశాల స్థాపించి పది వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ సాంకేతిక విద్యాలయం ప్రొఫెసర్ (ఎన్ఐటిడబ్ల్యూ) ప్రొఫెసర్ టి.ఫణిరమ తేజస్వి, భారతీయ వ్యవసాయ శాస్త్రవేత్త, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ ఎట్ ది రీజనల్ అగ్రికల్చరల్ రీసెర్చ్ స్టేషన్ (రిటైర్డ్) డాక్టర్ రావుల ఉమారెడ్డి హాజరయ్యారు. ప్రతి విద్యార్థి తనకు కేటాయించిన దేశానికి బాధ్యతాయుతంగా ప్రాతినిధ్యం వహించాలని, నిజమైన నాయకత్వం పదవిలో కాకుండా విలువలు, నైతికతలో ఉంటుందని పేర్కొన్నారు. డాక్టర్ ఉమా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి రోజూ స్వీయాభివృద్ధి సాధించడమే నిజమైన విజయమని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం, రైతుల సేవలను గౌరవిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్. సరితా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రపంచ దృష్టికోణం, నాయకత్వ లక్షణాలు, సమస్యల పరిష్కార సామర్థ్యాలను పెంపొందించుకోవటం నిర్వహణ లక్ష్యమని తెలిపారు.

## ప్రధాని మోడీ మెడలు వంచిన రాహుల్ గాంధీ

### రాహుల్ దెబ్బకు ధర్మేంద్ర ప్రధాన్ ఔట్

### రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంలో కేంద్రం మెడలు వంచి విద్యార్థుల అభీష్టాన్ని నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది. రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ లకు దక్కుతుందని ఎర్రబెల్లి స్వర్ణ చెప్పారు.28 రోజులుగా విద్యార్థులు నిరసన తెలుపుతున్నా చీమ కుట్టినట్టైనా లేని ప్రధాని మోడీకి, విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ మద్దతు పలికి దేశవ్యాప్తంగా ఉద్యమించటంతో దిగిరాక తప్పని పరిస్థితి నెలకొందని అన్నారు. ఇది విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదని, రాబోయే రోజుల్లో ప్రధాని మోడీని గద్దెదించటమే తమ కర్తవ్యమని, రాహుల్ గాంధీని ప్రధానిని చేసేంతవరకు తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు. నిరసనల్లో మృతి చెందిన విద్యార్థులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడ్డవారికి తగిన వైద్యం అందించాలని, మృతుల కుటుంబాలకు కోటి చొప్పున ఎక్స్ గ్రేషియా, ఒక ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## యశోదలో క్యాన్సర్ చికిత్సా నూతన విధానం

**ప్రజాపక్షం /హనుమకొండ టౌన్ :** యశోద హాస్పిటల్ లోని ఆంకాలజీ విభాగం సమగ్ర,రోగికేంద్రిత, వ్యక్తిగతీకరించిన క్యాన్సర్ చికిత్సను అందించడానికి కట్టుబడి ఉందని యశోద హాస్పిటల్ డాక్టర్ భరత్ ఎ వాస్వాని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోగికి జెనరేషన్ సీక్వెన్సింగ్ ఎన్ జి ఎస్,ఫిష్ పరీక్షలు, ఫ్లో సైటోమెట్రీ, ఇతర ప్రత్యేక మాలిక్యులర్ పరీక్షల ఫలితాల ఆధారంగా వ్యక్తిగ చికిత్సా ప్రణాళిక రూపొందించబడుతుందని, ఈ పరీక్షలు రోగికి అత్యంత ప్రభావవంతమైన చికిత్సను ఎంపిక చేయడంలో సహాయపడతాయని తెలిపారు.క్లిష్టమైన కేసులను క్రమం తప్పకుండా నిర్వహించే మల్టీడిసిప్లినరీ ట్యూమర్ బోర్డ్ సమావేశాల్లో మెడికల్ ఆంకాలజిస్టులు, సర్జికల్ ఆంకాలజిస్టులు,రేడియేషన్ ఆంకాలజిస్టులు,పాథాలజిస్టులు,రేడియాలజిస్టులు, ఇతర నిపుణులు కలిసిచర్చించి, ఉత్తమ చికిత్సా విధానాన్ని నిర్ణయిస్తారు.తమ ఆసుపత్రిలో కీమోథెరపీ, టార్గెటెడ్ థెరపీ,ఇమ్యూనోథెరపీతో పాటు, అవసరమైన రోగులకు నీ క్యాట్‌టీ సెల్ థెరపీ వంటి ఆధునిక సెల్యులర్ క్యాన్సర్ చికిత్సా సౌకర్యాలు అందించడం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మేనేజర్ రాజకుమార్, అసిస్టెంట్ మేనేజర్ నరేష్ పాల్గొన్నారు.

## ఏకాదశి రోజున లడ్డూ ప్రసాద ఉచిత వితరణ

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామికి ప్రీతి పాత్రమైన లడ్డూ ప్రసాద ఉచిత వితరణ ఏకాదశి రోజు తన చేతులమీదుగా చేయడం ఆనందంగా ఉందని మాజీ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ అన్నారు.శ్రీ శ్రీనివాస పద్మావతీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యం లో శనివారం ఏకాదశి సందర్భంగా బాల నగర వెంకటేశ్వర స్వామి దేవాలయం బయట ఉచిత లడ్డూ ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కల్పన నవీన్ ప్రారంభించారు. ఈ ట్రస్ట్ లో తాను కూడా ఒక సభ్యురాలు కావడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏకాదశి రోజున గీతా భవన్ లో, సెకండ్ బ్యాంకు కాలనీ బాలాజీ టెంపుల్ లో,టీచర్స్ కాలనీ వెంకటేశ్వరాలయం లో, ఎల్లమ్మ బజార్ లోని కొత్త గుడి,రామానుజ కూటం లో, బట్టల బజార్ లోని బాల నగర వెంకటేశ్వర ఆలయం బయట సుమారు 3000 లడ్డూలను పంపిణీ చేయడం జరిగింది. ట్రస్ట్ ఆధ్వర్యంలో గోవింద రాజుల గుట్ట వద్ద గిరి ప్రదక్షణ సమయంలో లడ్డూ ప్రసాద వితరణ తో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

## 27 నుండి ఎంఏ తెలుగు మూడో సెమిస్టర్ తరగతులు

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ హంటర్ రోడ్ లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో 20262027 సంవత్సరానికి సెకండ్ ఇయర్ ఎంఏ తెలుగు రెగ్యులర్ కోర్సు మూడో సెమిస్టర్ తరగతులు ఈ నెల 27 సోమవారం నుండి ప్రారంభమవుతాయని జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తరగతులకు తప్పక హాజరుకావాలసిందిగా సూచించారు.

## ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు

### రిటర్డ్ డిపిఒ కెమ్మసారం పోచయ్య

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** నేటి యువత ఏకలవ్యుని క్రమ శిక్షణ,పట్టుదల,లక్ష్య సాధనను స్ఫూర్తిగా తీసుకోవాలని రిటర్డ్ డిపిఒ,ఏకలవ్య సంఘం గౌరవ అధ్యక్షుడు కెమ్మసారం పోచయ్య అన్నారు. శనివారం సిద్దిపేట పట్టణ కేంద్రంలో ఏకలవ్య ఎరుకల కుల సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఏకలవ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుభక్తి, పట్టుదల, ఆత్మవిశ్వాసానికి ప్రతీక ఏకలవ్యుడు అని,ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని, సమాజ అభ్యున్నతికి యువత సేవాభావంతో ముందుండాలని, ఎరుకల కుల సామాజిక వర్గం సంక్షేమానికి,హక్కుల సాధనకు రాజకీయాలకతీతంగా ఐక్యంగా కృషి చేయాలని తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో శాశ్వత ఏకలవ్య విగ్రహం ఏర్పాటు చేసుకోబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కెమ్మసారం మురళి, లక్ష్మ ణ్, ఎల్లయ్య, నర్సింలు, సంతోష్, రాజేష్ ఖన్నా, శ్రీనివాస్, శ్రావణ్, భగవాన్,నాగరాజు, ప్రశా ంత్, ముత్తయ్య, యాదగిరి, పెంటయ్య తదితరులు పాల్గోన్నారు.

## గర్భధారణలో మధుమేహంపై శాస్త్రీయ సదస్సు

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** "గర్భధారణలో మధుమేహం" అనే అంశంపై శనివారం సురభి వైద్య కళాశాలలో శాస్త్రీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 150 మంది వైద్యులు,అధ్యాపకులు, పిజి విద్యార్థులు హాజరై శాస్త్రీయ చర్చల్లో పాల్గోన్నారు. సదస్సులో ఫెర్నాండెజ్ హాస్పిటల్ సీనియర్ ఫిజీషియన్ డా ఉషా,డిడి హాస్పిటల్ ఒబిజి కన్సల్టెంట్ డా మంజులారావు ముఖ్య వక్తలుగా పాల్గోని గర్జధారణలో మధుమేహం గుర్తి ంపు, చికిత్స, ఆహార నియమాలు, తల్లిశిశు ఆరోగ్య సంరక్షణ, ప్రసవానంతర సమస్యల నివారణ వంటి అంశాలపై సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ రఫీ, ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజ,డాక్టర్లు మమత, మంజుకుమారి, సరళ, చంద్రకళ, పిఆర్ఒ పరుశరాములు తదితరులు పాల్గోన్నారు.

## తొలి ఏకదశితో భక్తులతో కిటకిటలాడిన వైష్ణవ ఆలయాలు

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** తోలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా కేంద్రం లోని వైష్టవ ఆలయాలు సందడిగా మారాయి. హిందువులకు పవిత్రమైన రోజుగా భావించే తొలిఏకాదశిని పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వరాలయం భక్తులతో క్రిక్కిరిసిపోయింది. శనివారం రోజు కావటంతో ఆలయానికి భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చారు. వేలాదిమంది భక్తులు పెద్దఎత్తున తరలిరావటంతో ఆలయంలోకి వెళ్లటానికి సైతం దారులు లేని పరిస్థితులుఏర్పడింది. ఆలయ కమిటి అధికారులు భక్తులకు ఏలాంటి ఏర్పాట్లు చేయకపోవటం వల్ల భక్తులు పడరాని పాట్లు పడ్డారు. భక్తులు ధైవదర్శనంతో పాటు తిరిగి బయటకు వచ్చేందుకు తీవ్ర అవస్థలు పడ్డారు.తీవ్ర వ్యయప్రయాసాల మధ్య భక్తులు స్వామివారిని దర్శించుకొని తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. భ క్తులు స్వామి వారి దర్శనానికి గంటల తరబడి ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైన అధికారులు భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.

## మహిళల ఆర్థిక సాధికారతకు సమాఖ్య సంఘాలు

### సర్పంచ్ బర్మ రాజమల్లయ్య



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** మహిళా సంఘాల ఆత్మవిశ్వాసం, స్వయం ఉపాధి, మహిళల ఆర్థిక సాధికారతకు మహిళ సమాఖ్య సంఘాలు కీలకం అని, స్వయం సంఘాలు ఒకే వేదికపైకి తీసుకవచ్చి వారిఆత్మగౌరవానికి మహిళలకు సమాఖ్య భవనాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని బైరాన్‌పల్లి గ్రామ సర్పంచ్ బర్మ రాజమల్లయ్య పేర్కొన్నారు. ధూల్మిట్ట మండలం బైరాన్‌పల్లి గ్రామంలో రెండు విఓ సంఘాల మహిళలకు 10 లక్షల చొప్పున వి.బి.జి. రాంజీ ద్వారా రెండు భవనాల నిర్మాణం కోసం 20 లక్షలతో శనివారం గ్రామ ఉప సర్పంచ్ సిద్దులు, పాలకవర్గం సభ్యులుపాటుగా వివో సంఘాల మహిళలతో కలసి సర్పంచ్ బర్మ రాజమల్లయ్య భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బైరాన్‌పల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దినట్లు గ్రామ సర్పంచ్ బర్మ రాజమల్లయ్య, పాలకవర్గం సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కట్కూరి రాజు, వివో అధ్యక్షులు రాగుల రజిత, చెలిమిల కళ్యాణి, సీసీ కనకచంద్రం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పందిళ్ల శ్రీనివాస్ గ్రామ అంగన్వాడి టీచర్లు, మహిళ సంఘాల నాయకురాళ్లు గ్రామ మాజీ నాయకుల, గ్రామ ప్రముఖులు, యువజన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గోన్నారు. తదితరులు పాల్గొన్నారు.

## రుక్మిణి సమేత పాండురంగ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:** సిద్దిపేట జిల్లా బావానందపూర్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రం పాండురంగ ఆశ్రమంలో అత్యంత వైభవంగా జరుగుతున్న 95వ ఆషాఢ ఉత్సవాలలో భాగంగా శాసన మండలి సభ్యులు శ్రీపాల్ రెడ్డి, పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి, సంఘ అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి తదితరులు శనివారం స్వామివారిని దర్శించుకుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక కార్య్ర కమాలలో వారు పాల్గోని తన్మయంత్వ పొందారు. ఆశ్రమానికి చేరుకున్న నాయకులకు కమిటీ సభ్యులు సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసు పల్లి శశిధర్ శర్మ, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి, వేద ఆశీర్వచనం చేశారు. ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోశాలతో, రైతులు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆనంద రెడ్డి, సంఘ మాసపత్రిక సంపాదక సభ్యులు పిన్నింటి రామకృష్ణారెడ్డి, మర్కుక్ మండల అధ్యక్షులు రేబల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, నరసింహులు, ఆయా మండలాల బాధ్యులు నేతలు రమణారావు, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, భగవాన్ రెడ్డి పాల్గొ న్నారు.

## 27న ప్రజావాణి తాత్కాలిక రద్దు

### కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** ఈనెల 27న సోమవారం ఐటిఓసి సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం జనాభా లెక్కలు, భూముల రీసర్వేకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలు ఉన్నందున జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కలికంగా రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి ప్రజావాణి కార్యక్రమంకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరానికి ఎవ్వరు రావద్దని సూచించారు. ఆతర్వాత సోమవారం నుండి యదావిధిగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పూర్తి పారదర్శకత

### తప్పుడు ప్రచారాలను ఖండించిన సర్పంచ్ తార్యానాయక్

**ప్రజాపక్షం/రామాయంపేట:** ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికను ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అత్యంత పారదర్శకంగా అధికారుల సమక్షంలో ఎంపికలు చేశామని రామాయంపేట మండలం పర్వతాపూర్ సర్పంచు తార్యానాయక్ స్పష్టం చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సర్పంచు మాట్లాడుతూ ఇళ్లు, ఉద్యోగాలు ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారని ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని ఖండించారు. ప్రభుత్వం ఇప్పటి వరకు పర్వతాపూర్ గ్రామానికి మొదటగా 9, రెండవ విడత 5, చివరగా 23 ఇళ్లు మంజూరు చేసిందన్నారు. సొంత ఇళ్లు లేని అర్హులైన నిరుపేద కుటుంబాలకే కేటాయించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలను తప్పుదోవ పట్టించేలా వాస్తవాలకు విరుద్ధంగా కథనాలు ప్రచురించడం బాదాకరమన్నారు. ప్రభుత్వం ఇప్పటి వరకు కొత్త పించన్ పథకాన్ని ప్రారంబించలేదని అలాంటప్పుడు అనర్హులు, అర్హుల విషయం ఎలా తెలిసిందో అని ఇలాంటి ఎలాంటి అవకతవకలకు తావులేదని అర్హులైన లబ్దిదారులకు మాత్రమే ఇచ్చాని ప్రజలు అసత్య ప్రచారాలు నమ్మవద్దన్నారు.

## ఘనంగా బోనాల పండుగ



**ప్రజాపక్షం/కొండాపూర్ :** ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు అనంతసాగర్ లో అంగరంగ వైభవంగా జరిగాయి. శనివారం కొండాపూర్ మండలంలోని అనంతసాగర్ లో ఆషాఢ మాసం సందర్బంగా పోచమ్మ, దుర్గాదేవి, ఎల్లమ్మ ,మైసమ్మ, దేవాలయాల్లో గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేశారు. డప్పు చప్పుళ్ల ,శివ సత్తులు, విన్యాసాలతో మహిళలు పెద్ద ఎత్తున్న బోనాలతో తరలి వెళ్లి సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవాల్లో గ్రామస్థులు బందు మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపి రఘునందన్‌ను కలిసిన బిజెపి నేత బాల్ రెడ్డి



**ప్రజాపక్షం / గజ్వేల్:** మెదక్ ఎంపీ రఘునందన్ రావు విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగి రాగా, శనివారం సిద్దిపేట జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బాల్ రెడ్డి ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శ్రీ విద్యాధరి అమ్మవారి ప్రసాదం అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా తనకు జిల్లా బీజేపీ కార్యవర్గంలో అవకాశం కల్పించడానికి సహకరించిన ఎంపీ రఘునందన్ కు ఆయన కృతజ్ఞతలు తెలపగా, జిల్లా బిజెపి అధ్యక్షుడు భైరీ శంకర్ ముదిరాజ్, పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎల్లు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరాటే క్రీడలో గిన్నిస్ వరల్డ్ రికార్డుకు ఎంపిక కావడం అభినందనీయం

**ప్రజాపక్షం / గజ్వేల్:** కరాటే క్రీడలో అసాధారణ ప్రతిభ కనబరిచి గిన్నిస్ వరల్డ్ రికార్డుకు ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్, జాతీయ యూత్ అవార్డు గ్రహీత డాక్టర్ దేశబోయిని నర్సింహులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గిన్నిస్ వరల్డ్ రికార్డుకు ఎంపికైన విద్యార్థులను ఆయన హృదయ పూర్వకంగా అభినందించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి జిల్లా, రాష్ట్రం, దేశానికి మరింత పేరు ప్రతిష్ఠలు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించి, ఈ అరుదైన విజయానికి వారిని సిద్ధం చేసిన కియో జపాన్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నరేందర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కరాటే విద్యార్థులు, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## కొండపాక మండల్‌లోనే యంగ్ ఇండియా స్కూల్ ఉండాలి

### బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల ఆందోళన



**ప్రజాపక్షం/కొండపాక :** యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కొండపాక లోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం కొండపాక మండలం వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు నెలల క్రితం కొండపాకలో ఏర్పాటు చేయాలని మంజూరు చేసి సీఎం ప్రారంభించినప్పటికీ ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదని ఆ పాఠశాలను కాంగ్రెస్ నాయకులే ఇతర ప్రాంతాలకు తీసుకుపోయే ప్రయత్నం చేశారని బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. కొండపాకకు మంజూరైన పాఠశాలను కొండపాక లోనే ఏర్పాటు చేయాలని మండలంలో పలుచోట్ల ప్రభుత్వ భూమి ఉందని అనువైన చోటనే దాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాజీవ్ రహదారిపై కొద్దిసేపు రాస్తారోకో చేశారు .ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలిచ్చారు. కొండపాకలో ఏర్పడే వరకు తమ ఆందోళనను విరమించేది లేదని హెచ్చరించారు. సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు అనంతల ప్రశాంత్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం జరగగా కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు నూనె కుమార్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓవర్‌లోడ్ సమస్యను పరిష్కరించాలి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం బిజిలీపూర్ గ్రామంలో విద్యుత్ ఓవర్‌లోడ్ సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు విద్యుత్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ గ్రామంలో ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన సింగల్‌ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్‌తో గత ఆరునెలలుగా ఓవర్‌లోడ్‌తో ఫేస్‌వైర్ తరుచూ పోతుందని, దీంతో విద్యుత్ సమస్య తలెత్తుందని అన్నారు. ఈ విషయమై ఏఈ నరేందర్‌కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని, తక్షణమే ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చి కరెంట్‌ను పునరుద్ధరించాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

## జల సవరక్షణ పనులపై సమావేశం

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో జలసిరి (వీబీ జీ ఆర్‌ఏఎమ్‌జీ) పథకం కింద చేపట్టనున్న జల సంరక్షణ పనులపై సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్లు, బోర్‌వెల్ రీఛార్జ్, కమ్యూనిటీ సోక్ పిట్స్ తదితర పనుల ప్రాముఖ్యతను వివరించారు. భూమి ఉన్న ప్రతి స్వయం సహాయక సంఘం (ఎస్ ఎచ్ జీ) సభ్యుడు కనీసం రెండు ఫామ్ పాండ్ల నిర్మాణానికి ముందుకు రావాలని సూచించారు. అనంతరం ఎస్ ఎచ్ జీ సభ్యులకు హూమ్ స్టెడ్ మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగం రేణుక, ఏ పీ ఎమ్ శకుంతల, పంచాయతీ కార్యదర్శి రాజు, ఈ సీ నవాజుద్దీన్, వార్డు సభ్యులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గమ్మ సన్నిధిలో జిల్లా విద్యాధికారి

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారి రాజు శనివారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆయన జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొట్టమొదటిసారిగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు శంకర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. డిఇఓ రాజుకు వేద పండితులు ఏడుపాయల ఆలయ ప్రశస్తిని వివరించారు. ఆయన వెంట అక్షయ పాత్ర మెదక్ ప్లాంట్ మేనేజర్ త్రిపాఠి, పవన్ కుమార్, రాకేష్ కుమార్, భ ట్టు నాగరాజు, వికాస్ రాజు, బత్తిని రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జలసిరి గ్రామసభ విజయవంతం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామాభివృద్ధి, భూగర్భజలాల సంరక్షణ, రైతాంగ సంక్షేమాన్ని లక్ష్యాంగా పెట్టుని గ్రామంలో తెలంగాణ జలసిరి గ్రామసభను సర్పంచ్ బుర్ర మురళీగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భూగర్భ జలాల పరిరక్షణ, నీటి వనరుల సమర్ధ వినియోగం, వర్షపు నీటి సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామస్థుల సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వామి, కార్యదర్శి నగేష్, ఏపీఓ అనీల్‌కుమార్‌గౌడ్, వార్డు సభ్యులు బాలేష్, ఇరన్ రాజు, పిల్లి మధు, గుర్రాల కుమార్, భిక్షపతి తదితరులు ఉన్నారు.

## ఎంపి రఘునందన్ రావును కలిసిన బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నత్తి మల్లేష్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సిద్ధిపేట జిల్లా బిజెపి కమిటీ కార్యవర్గ సభ్యులంతా కలిసి శనివారం ఎంపీ రఘునందన్ రావు ను హైదరాబాద్ లోని వారి నివాసంలో పూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు కమిటీ సభ్యులందరిని కాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడి పని చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విభీషణ్ రెడ్డి, ఖమ్మం వేంకటేశం,జిల్లా ఉపాధ్యక్షుడులు పల్లి బాల్ రెడ్డి, మాచర్ల కుమారస్వామి, కట్ట భాగ్యలక్ష్మి, కార్యదర్శి ఎల్కంటి సురేష్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నునవాత్ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవలో యూరియా బుకింగ్




**ప్రజాపక్షం/రేగోడు :**మెదక్ జల్లా రేగోడ్ రైతులకు యూరియా పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం మరింత సులభంగా ప్రతిష్టాపంగా చేపట్టింది సబ్సిడీ యూరియా పక్కదారి పట్టకుండా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకునే విధానాన్ని అమలు చేయగా రైతులకు ఇబ్బంది కలగకుండా సులభంగామీసేవ లో బుకింగ్ చేసుకునే విధానాన్ని అమలు చేశారు ఎకర్ భూమికి రెండు బస్తాలు యూరియా రెండు విడతలుగా రైతులకు మీసేవ లో బుకింగ్ చేసుకునే విధంగా రైతులకు అందుబటు లో ఉండే విధంగా స్థానిక ఫర్టిలైజర్ యూరియా బస్తాలు పంపిణీ చేయడం జరుగుతు అన్నారు మీసేవ కేంద్రానికి భూమి పట్టా పాస్ బుక్ మొబైల్ తీసుకుని వెళ్లాలి ఓటీపి తో ఫర్టిలైజర్ షాపుకు వెళ్లాలని అన్నారు ఈ ఓటీపి 48 గంటల్లో వరకు పనిచేస్తుందని అన్నారు మీసేవ ఎడిఎం సందీప్.

## రోడ్లు తవ్వేశారు... వేయడం మరిచి పోయారు

### కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం -సీఎంసి అధికారుల బాద్యాత రాహిత్యం



**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** పటాన్‌చెరు ముత్తంగి పరిధి సాయి ప్రియకాలనీలో సమస్యలు కాలనీ వాసుల్ని ఇబ్బందిపెదుతున్నాయి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఈ ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. గతంలో ఈ ప్రాంతం తెల్లాపూర్ మున్సిపాల్టిలో భాగంగా ఉండేది. ఇప్పుడు సైబరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఈ ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. గతంలో ఈ ప్రాంతం తెల్లాపూర్ మున్సిపాలిటీ భాగంగా ఉండేది ఇప్పుడు సైబరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ పరిదిలో చేర్చారు. జాతీయ రహదారికి పక్కనే ఉన్న ఇక్కడ రోడ్ల దుస్థితి చూస్తే మాత్రం జాలీ పడక తప్పదు ముత్తంగి కి దూరంగా ఇస్నాపూర్ మున్సిపాలిటీకి ఆనుకొని ఉన్న సాయిప్రియకాలనీలో అంతర్గత డ్రైనేజ్ కోసం రోడ్లు అన్ని తవ్విపారేశారు. సిమెంట్ రోడ్లకి మద్యలో పైపులు పెట్టి మ్యాస్ హోల్స్ కట్టారు. రోడ్లను అలాగే వదిలేశారు. ఇటీవల పడిన వర్షాలతో ఈ ప్రాంతం చెత్తడి చిత్తడిగా మారింది. ఎన్ని రోజులైన ఈ రోడ్డు అలాగే ఉన్నాయి. రోడ్లను చదును చేసి కొత్త రోడ్లనువేయాల్సిన అధికారులు బాద్యాత రహిత్యాంగా వ్యవహరిస్తున్నారు. సాయిప్రియ కాలనీకి ఆనుకొని ఉన్న సనా వెంచర్ 1 విజేత కాలనీ వాసులకు ఇదే ఆదారం వేసవిలో పనులు చేయాల్సింది పోయి వర్షాకాలంలో పనులు ప్రారంభించి అక్కడిక్కడే వదిలేయడంతో స్కూళ్లకు వెళ్లేందుకు స్కూల్ బస్సులు రావడం లేదు. గతంలో ముత్తంగి చర్చి డైమండ్ హోటల్ సాయి ప్రియ కాలనీకి వెళ్లే దారి లేకుండా పోతొంది. ఇస్నాపూర్ చౌరస్తాలో దిగి తిరిగి సాయి ప్రియకాలనీ విజేత కాలనీ సనా వెంచర 1 ,2 కి నడిచి వెళ్లలేక అవస్థలు పడుతున్నారు. సీఎంసీ అధికారులు వెంటనే సమీప కాలనీ వాసులు కోరుతున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాధికారి ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** ప్రభుత్వ జూనియర్ కళాశాలను సంగారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవింద్‌రాం శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో బాగంగా కళాశాలలోని మౌలిక వసతులు , తరగతి గదులను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం కళాశాలకు సంబందించిన ఆకడమిక్ రికార్డులు, హాజర రిజిష్టర్లు ,అద్యాపకులు టీచింగ్ డైరీలను నిశితంగా తనిఖీ చేసారు. ఈ సందర్బంగా కళాశాలలో రికార్డుల నిర్వహణ పరిశుభ్రత ,విద్యార్థుల క్రమ శిక్షణపై డీఐఈఓ సంతోషం వ్యక్తం చేసారు. ముఖ్యంగా ఈ విద్యాసంవత్సర ంలో కళాశాలలో అడ్మిషన్లు గణనీయంగా పెరగడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ కళాశాల ప్రదానాచార్యులు ఆర్ వెంకటేశ్వరరావు, ,అద్యాపక బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం అద్యాపకులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో డీఐఈ గోవిందరామ్ మాట్లాడుతూ ప్రవేశాలు పెంచడంలో చూపిన ఉత్సహాన్ని రాబోయే వార్షిక పరీక్షల ఫలితాల్లోను చూపించాలని పిలుపు నిచ్చారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తూ రాబోయే వార్షిక పరీక్షలో అత్యుత్తమ ఫలితాలు సాదించేలా వారిని మానసికంగా ఆకడమిక్ సిద్ధం చేయాలని అద్యాపకులకు సూచించారు. కళాశాల ప్రధాన చార్యులు ఆర్ వెంకటేశ్వరావు మాట్లాడుతూ తమ కళాశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య అనుభవజ్ఞులైన అద్యాపకుల బోదన , మెరుగైన వసతుల వల్లే ప్రతి ఏటా ఆడ్మిషన్లు పెరుగతున్నాయని తెలిపారు. తమ కళాశాలను సందిర్శించి రికార్డులను పరిశీలించి విద్యార్థులకు ,సిబ్బందికి విలువైన సూచనలు ప్రశంసలు అందించిన డీఐఈఓకు ప్రత్యేక దన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు , అద్యాపకులు ,ఇతర సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు శివ్వంపేటలో విద్యుత్‌కు అంతరాయం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మనోహరాబాద్ మండల పరిధిలోని 132/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా మండల కేంద్రమైన శివ్వంపేటలో ఉదయం 11 గంటల నుంచి మద్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో వ్యవసాయ బోర్లకు సైతం అంతరాయం కలుగుతుందని తెలిపారు. ప్రజలు, రైతులు విద్యుత్‌శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## ఎస్ఐఆర్ వంద శాతం పూర్తి

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట మండలంలోని ఓటర్లు యొక్క ఏనుమేరేషన్ ఫారములు శనివారం వరకు అందచేసిన వారవి వంద శాతం ఆన్లైన్ పూర్తి చేయ నైనదని మండల తహాశీల్దార్ నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సహాకరించిన మండలములోని ఓటర్లు అందరికి, అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులకు అధికారులకు, మిత్రులకు అభినందనలు తెలియజేశారు. అందచేయని ఓటర్లు ఎవరైనా ఉన్నచో ఈ నెల చివరి తేదీ వరకు తహాశీల్దార్ కార్యాలయమునకు అందజేసినచో ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు.

## నగరం, కల్వకుంట గ్రామాలలో జలసిరి గ్రామసభలు

### ఎంపిడిఓ, ఏపీఓ అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభలు



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నగరం, కల్వకుంట గ్రామలలో విబిజి రామ్ జి పథకంలో భాగంగా జల సిరి కార్యక్రమంలో ఎంపిడిఓ రాజి రెడ్డి, ఏపీఓ అధ్యక్షతన మరియు సర్పంచ్ అంతంపల్లి సుశీల సమక్షంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. గ్రామలల్లో ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, పంట పొలాల్లో పంట కుంట, ఊరికి ఊట కుంట, కమ్యూనిటీ సోక్ పిట్, బోర్ వెల్ రీచార్జ్ తదితర పనులపై అవగాహన కల్పించి ఇట్టి పనులు చేపట్టడం వలన భూగర్బ జలాలు పెరుగుతాయని అలాగే కూలీలకు ఉపాధి లభిస్తుందని తద్వారా ఎల్‌నినో వాతావరణ మార్పులను కూడా తట్టుకోవచ్చని తెలియజేయడం జరిగింది. అలాగే గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి చెట్లను నాటడం జరిగింది. హూమ్ స్టెడ్ ప్లాంటేషన్ లో భాగంగా ప్రతి ఇంటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, సంతోష్ కుమార్, గ్రామ ఉప సర్పంచ్ నాజం శ్యామల శివరాములు, సీసీ రవీందర్, వార్డు మెంబర్స్ సుభాష్, లక్ష్మ ణ్, మైపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ బాలరాజు, గోపి, వివోఏలు సునీత, సజాత, ఎస్ఎచ్‌జీ మహిళలు ఆశా వర్కర్లు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ భద్రతకు పెద్దపీట

### 4వ వార్డు సభ్యులు శ్వేత అనంతయ్య

**ప్రజాపక్షం/కొండాపూర్ :** గ్రామ భద్రతకు పెద్దపీట వేస్తున్నామని మల్కాపూర్ 4వ వార్డు సభ్యులు డప్పు శ్వేత అనంతయ్య అన్నారు. గ్రామంలోని 4,12 వార్డులలో గత కొన్ని సంవత్సరాలుగా శిథిలావస్థకు చేరకుని ప్రజలకు ప్రమాదకరంగా మారిన పురాతన విద్యుత్ స్థంబాలను తొలగించి వాటి స్థానంలో నూతన విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేశారు. వర్షాకాలంలో పగుళ్లు ఏర్పడి వంగిపోయిన పాత విద్యుత్ స్థంబాలు ఎప్పుడు కూలిపోతాయోనన్న అందోళనతో గ్రామస్తులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు సానుకూలంగా స్పందించి కొత్త విద్యుత్ స్థంబాల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి సహకరించిన విద్యుత్ శాఖ అధికారులకు గ్రామ సర్పంచ్‌కు అలాగే సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన తొటి వార్డు సభ్యులందరికి 4వ వార్డు సభ్యుడు డప్పు శ్వేత అనంతయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ చర్య అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంపై రైతులు అప్రమత్తం

ఎఎంసి చైర్మన్ కూన గోవర్ధన్



ప్రజాపక్షం/మెట్‌పల్లి: ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ రూపొందించిన కంటింజెన్సీ ప్లాన్‌లోని సూచనలను రైతులు తప్పనిసరిగా పాటించాలని మెట్‌పల్లి ఎఎంసి చైర్మన్ కూన గోవర్ధన్ పిలుపునిచ్చారు. వ్యవసాయ శాఖ విడుదల చేసిన అవగాహన వీడియోలో పొందుపరిచిన సూచనలను రైతు సోదరులు తప్పకుండా అనుసరించాలని ఆయన కోరారు.వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల నిర్వహణ చేపట్టడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన విధంగా వ్యవసాయ పనులు చేపట్టి, ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలని రైతులకు కూన గోవర్ధన్ విజ్ఞప్తి చేశారు.

# మొగిలిపేట రహదారికి తాత్కాలిక మరమ్మతులు

ప్రజాపక్షం/మల్లాపూర్: మెట్పల్లి, ఖానాపూర్ ప్రధాన రహదారి మధ్యలో ఉన్న మొగిలిపేట గ్రామంలో రహదారి గుంతలుగా ఏర్పడడంతో గ్రామ సర్పంచ్ గోల్కొండ కళా రమేష్ తాత్కాలిక మరమ్మత్తులు శనివారం చేపట్టారు. ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వడి నర్సింగారావు దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన అనంతరం తాత్కాలిక మరమ్మతులు చేయించారని, కొద్దిరోజుల్లోనే ఆర్ అండ్ బి శాఖ ద్వారా శాశ్వత రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. సమస్య తెలిపిన వెంటనే స్పందించిన నర్సింగారావుకు సర్పంచ్ కళ రమేష్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వర్షాకాల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

డిఎంహెచ్ఒ డాక్టర్ సుజాత

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, చికెన్‌గునియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి ఆమె సూచించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడంతో పాటు జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని ఆమె మండల ప్రజలకు సూచించారు.ఆమె వెంట జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డాక్టర్ నరేంద్ర, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ హరీష్, హెల్త్ ఎడ్యుకేటర్ తులసి రమణ, సూపర్వైజర్లు, ఎఎన్ఎంలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల విజయమే

ఖుతుబోద్దీన్ పాషా



ప్రజాపక్షం/మెట్‌పల్లి : కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయడం దేశంలోని విద్యావేత్తలు, విద్యార్థి లోకం సాధించిన ఘన విజయమని మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా అన్నారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. దేశంలో వరుసగా జరుగుతున్న పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలు, అవకతవకల కారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడిందని మండిపడ్డారు.విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ, వివిధ విద్యార్థి సంఘాలు చేపట్టిన పోరాటాల ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు.భవిష్యత్తులోనైనా కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకుండా,పూర్తి పారదర్శకతతో పోటీ పరీక్షలను నిర్వహించాలని ఖుతుబోద్దీన్ పాషా డిమాండ్ చేశారు.

# వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకే 'జలసిరి'

జెడ్‌పి సిఇఒ గౌతమ్ రెడ్డి



ప్రజాపక్షం/పెగడపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ 'జలసిరి' కార్యక్రమంపై శనివారం సమీక్షా సమావేశం జరిగింది.జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గౌతమ్ రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.ఎంపిడిఓ రామ్ జి ఉద్యోగులు,ఐకేపీ సిబ్బంది, వీఓఏలతో కలిసి మండలంలోని వివిధ పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఏర్పడే వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని గౌతమ్ రెడ్డి తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో వంద శాతం సురక్షిత తాగునీరు అందించడం,నీటి సంరక్షణను బలోపేతం చేయడమే దీని ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు.ప్రతి ఇంటికీ రక్షిత తాగునీటి కుళాయి కనెక్షన్ ఇవ్వడంతో పాటు,గ్రామాల్లో నీటి సంరక్షణ నిర్మాణాలను పటిష్టపరచడమే లక్ష్యమని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పనుల పురోగతిని ఈ సందర్భంగా సమీక్షించారు. జలసిరి కింద చేపట్టిన ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊట కుంటలు, బోరు బావుల రీఛార్జ్ నిర్మాణాలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.గ్రామాల్లో నీటి సంరక్షణ, తాగునీటి వినియోగంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో ఎంపీడీఓ ఈ. ప్రేమ్ సాగర్,ఎంపీవో శశి కుమార్ రెడ్డి, ఏపీవో అనిల్ కుమార్, ఏపీఎం రవి వర్మ,సీసీ తిరుపతి,టి ఏ లు రాజేశం,నాని, వివోఏ లు,తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల ఎస్ఐ చిరంజీవి సస్పెన్షన్ ఎత్తివేయాలి

ఎస్‌సి, ఎస్‌టి కార్పొరేషన్ చైర్మన్‌కు దళిత కౌన్సిలర్లు, నాయకుల వినతి



ప్రజాపక్షం/మెట్‌పల్లి : కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) చిరంజీవిపై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని కోరుతూ జగిత్యాల జిల్లాకు చెందిన పలువురు దళిత కౌన్సిలర్లు, దళిత సంఘాల నాయకులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎస్ఐ చిరంజీవిపై ఎలాంటి ఆధారాలు లేకుండా ఏకపక్షంగా సస్పెన్షన్ విధించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నిష్పక్షికంగా విధులు నిర్వహిస్తున్న దళిత అధికారిపై ఇలాంటి చర్యలు తీసుకోవడం సమంజసం కాదని పేర్కొన్నారు. చిరంజీవి సస్పెన్షన్ అంశంలో వెంటనే జోక్యం చేసుకుని,ఆయనకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని,సస్పెన్షన్‌ను ఎత్తివేసే దిశగా ఉన్నతాధికారులతో మాట్లాడాలని చైర్మన్ బక్కి వెంకటయ్యను కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య స్పందిస్తూ, ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లాకు చెందిన దళిత ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కష్టాలను తీర్చిన సర్పంచ్



ప్రజాపక్షం/ముత్తారం: రైతు సంక్షేమమే ధ్యేయంగా మచ్చుపేట గ్రామ సర్పంచ్ చిలువేరి జ్యోతిలక్ష్మణ్ తీసుకున్న తక్షణ చర్యలపై స్థానిక రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది. మచ్చుపేట శగ్రామంలోని తాళ్ల బాట నుండి తూలముల పొలాలకు వెళ్లే రహదారి ఇటీవల కురిసిన వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతింది. దీంతో పొలాలకు వెళ్లే రైతులు, వ్యవసాయ కూలీలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.రైతుల కష్టాలను, రహదారి పరిస్థితిని గుర్తించిన సర్పంచ్ చిలువేరి జ్యోతిలక్ష్మణ్ వెంటనే స్పందించారు. వ్యవసాయ పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా,స్వయంగా పర్యవేక్షించి రహదారిపై మొరం పోయించి అత్యవసర మరమ్మతులు చేయించారు. సమస్యను చెప్పిన వెంటనే పరిష్కరించి, చొరవ చూపిన సర్పంచ్ కి తూలముల రైతులు హృదయపూర్వక ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. రైతు సంతోషమే గ్రామ అభివృద్ధికి అసలైన బలం, ప్రజల సమస్యలకు వెంటనే స్పందించడమే నిజమైన ప్రజాపాలన అని ఈ సందర్భంగా రైతులు కొనియాడారు.ఈ రహదారి పరిశీలన, మరమ్మతు కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంత్తుల రాకేష్, వార్డు సభ్యులు దుండే జ్యోతి రాజిరాజేందర్, బంధారపు సాగర్, కోమల్ల సంధ్యతిరుపతి పాల్గొన్నారు. అలాగే సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలిపిన వారిలో స్థానిక రైతులు జట్టవేన రాజయ్య, బకతట్ల కుమార్, కంచు కుమార్, బకతట్ల దేవేందర్, జెట్టావేనా సంపత్, మేడవేన రవి,కలవేన తిరుపతి,యాదగిరి మల్లికార్జున్,జట్టవేన రవీందర్,సంపత్,దార్ల సది,యాదగిరి స్వామి, ముత్తె మహేష్,గోవిందుల సతీష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

# నిత్యావసర సరుకులు పంపిణీ




ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో రెక్సులర్ ఫౌండేషన్ సభ్యులలో అర్హులైన వారికి అన్నపూర్ణ యోజన పథకం కింద గోదావరిఖని రెక్సులర్ వెల్ఫేర్ ఫౌండేషన్ నాయకులు నెరెళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం పలు కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. భాస్కర చారి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి అబ్బాపూర్ మాజీ సర్పంచ్ యశోద రాజమౌళి ముఖ్యఅతిథిగా హాజరై లబ్దిదారులకు నిత్యవసర సరుకులు అందజేశారు .ఈ సందర్భంగా నిర్వాహకులు మా ట్లాడుతూ ఝార్ఖండ్ లో ప్రారంభమైన ఈ స్వచ్ఛంద సంస్థ ఎ లాంటి లాభాపేక్ష లేకుండా పేద ప్రజలకు సేవలందిస్తోందన్నా రు. విద్య , వైద్యం ,మౌలిక సదుపాయాలను ప్రతి పేదవానికి చేరవేయడమే సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అన్నదానం మహాదానం నీవు తిను మరో ఇద్దరికి తినిపించు అనే సందేశంతో అన్నదాన నిత్యవసర సరుకులు పంపిణీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# వాల్గొండా త్రికూట ఆలయ చైర్మన్‌గా లక్ష్మీ రమేష్

ప్రజాపక్షం/మల్లాపూర్ : వాల్గొండా గోదావరి తీరాన ప్రసిద్ధిగాంచిన శ్రీ రామలింగేశ్వర త్రికుటాలయ నూతన చైర్మన్గా చిలివేరి లక్ష్మి రమేష్, వైస్ చైర్మన్గా శీలం రవి లు శనివారం నియమితులయ్యారు. గోదావరి నది తీరాన వెలసిన శ్రీ రామలింగేశ్వర ఆలయంలో ప్రతి ఏటా శివరాత్రి శ్రావణమాసం ఉత్సవాల్లో వేలాది మంది భక్తుల పూజల అందుకుని ప్రాచీనాలయంగా అభివృద్ధి చెందిందని,భక్తుల ఆకాంక్షలకు కట్టుబడి ఉన్న శ్రీ రామలింగేశ్వర ఆలయ చైర్మన్గా తాను నియమితులైనందుకు ఆనందంగా ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి ఎన్నో సహాయ సహకారాలు చేశామని భవిష్యత్తులో మరింతగా అభివృద్ధి చేసేలా ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.వీరితోపాటు కమిటీ సభ్యులుగా ఉంగరాల సంతోష్ రజిత,నరసయ్య,రఘు నేరెళ్ల లక్ష్మి నరసయ్య,తదితరులు ఉన్నారు. కాగా పలువురు మహిళలు చైర్మన్గా ఎన్నికైన లక్ష్మి ని శాలువాతో సన్మానించి అభినందించారు.

# కొండగట్టు అంజన్నను సందర్శించిన రాష్ట్ర ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ చైర్మన్

శ్రీ బక్కి వెంకటయ్య



ప్రజాపక్షం/మల్యాల : జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు దేవస్థాన అధికారులు,ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, వేద పండితుల వేదాశీర్వచనం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి శేషవస్త్రంతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి అంజనా రెడ్డి,అదనపు కలెక్టర్ బి.ఎస్.లత స్థానిక ఎమ్మార్వో శ్రీనివాస్ ,హరిహరనాథ్ సునీల్ కుమార్ పర్యవేక్షకులు ఉప ప్రధాన అర్చకులు,చిరంజీవ స్వామి, స్థానాచార్యులు కపీంధర్, అధికారులు, తదితరులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు

ప్రజాపక్షం /మల్లాపూర్ : తొలి ముక్కోటి ఏకాదశి వేడుకలు పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఆలయాల్లో వేడుకలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని శ్రీ కనక స్వామి శివాలయం,వాల్గొండా గోదావరి నది తీరాన ఉన్న శ్రీ రామలింగేశ్వర ఆలయం భక్తులతో కిటకిటలాడాయి. మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలలోని ఆలయాల్లో వేకువ జాము నుండి భక్తులు ఆలయాలకు చేరుకుని స్వామివార్లకు ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిపించి మొక్కులను చెల్లించుకున్నారు. స్వామి వారం దర్శించుకున్న భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను పంపిణీ చేసి తొలి ముక్కోటి ఏకాదశి ప్రాధాన్యతను భక్తులకు వివరించారు.ఈ కార్యక్రమాలలో భక్తులు పాల్గొన్నారు.